ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 20, ఫిబ్రవరి 2025 16 పేజీలు



## ఆదర్శవంతంగా నమునా ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి



16లో.. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

యాజమాన్యాల బీరువాల్లో పట్టా సర్టిఫికెట్లు

విద్యార్థులకు తప్పని తిప్పలు

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రూ.180 కోట్లు బకాయిలు

### ఫీజు రీయింబర్స్‌మెంట్

# మంజూరు కాదు



**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:** విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి ఉచిత విద్యను అందిస్తున్నామని గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నప్పటికి రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉమ్మడి జిల్లాలో 180కోట్లకు పైగా చేరడంతో యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక ఉన్నత విద్య, ఇంటర్వ్యూలకు వెళ్లే విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ విద్యార్థులకు 180కోట్లకు పైగా ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు ఇవ్వకపోవడంతో ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు కుప్పలు తెప్పలుగా పేరకుపోతున్నాయి. ఒక ఖమ్మం జిల్లాలోనే 110 కోట్ల బకాయిలు ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.70 కోట్లు మొత్తం 180 కోట్లు బకాయిలు ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సి ఉంది.



2లో..



# ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరు కాదు

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులను భరిస్తుంది. ఆయా కళాశాలల్లో చేరే సమయంలో విద్యార్ధులు ఇచ్చే ధృవీకరణ పత్రాల ఆధారంగా యాజమాన్యాలు విద్యార్ధులను చేర్చుకుంటున్నాయి. 2021-22, 2022-2023, 2023-2024, 2024-2025 సంవత్సరం నుంచి ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు పేరుకుపోయాయి. ప్రధానంగా ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ, డిగ్రీ, పోసు ్టగ్రాడ్యుయేషన్ చదువుతున్న విద్యార్ధులకు ఇప్పటి వరకు నిధులు విడుదల కాలేదు. ఇక కోర్సులు పూర్తి చేసిన విద్యార్ధులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. ప్రభుత్వం నుంచి ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో తాము సర్టిఫి కేట్లు ఇవ్వలేకపోతున్నామని యాజమాన్యాలు చేతులు దులుపేసుకుంటున్నారు. కొందరు విద్యార్ధులు కోర్సులు పూర్తి చేసినప్పటికి సర్టిఫికేట్లు ఇవ్వకపోవడంతో కళాశాలల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఉన్నత చదువులకు ఇంటర్యూలకు వెళ్లాలంటే సర్టిఫికేట్లు తప్పనిసరి. అయితే ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికేట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు చెబుతుండటంతో ఏమి చేయాలో పాలుపోని స్థితిలో విద్యార్ధులు ఉన్నారు. ఆర్ధికంగా ఫీజు బకాయిలు చెల్లించలేని స్థితిలో ఉన్న విద్యార్ధులు కొట్టు మిట్టాడుతుండగా ఆర్ధిక పరిస్థితి స్థిరంగా ఉన్న వారు మాత్రం కళాశాలల ఫీజులు చెల్లిస్తున్నారు. ఇంటర్యూలకు వెళ్లేందుకు సర్టిఫికేట్లు లేక అనేక అవకాశాలు వదులుకుంటున్నామని విద్యార్ధులు ఆవేదన వెలిబుచ్చుచున్నారు. ప్రైవేటు ఉద్యోగాలకు వెళ్లాలన్నా విద్యార్హతలు అడుగుతున్నారని సర్టిఫి కేట్లు ఇవ్వకపోవడంతో బ్రతుకుదెరువు కష్టమవుతుందని విద్యార్ధులు ఆవేదన వెలిబుచ్చుచున్నారు. ఇది ఇలా ఉండగా మరో వైపు విద్యా సంస్థల యాజమాన్యాలు కూడా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో నిర్వహణ భారం మోయలేకపోతున్నామని ఆవేదన వెలిబుచ్చుచున్నారు. తమ కళాశాలలో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది సైతం జీతాలు ఇవ్వలేకపోతున్నామని వారు పేర్కొంటున్నారు. కొన్ని విద్యా సంస్థల్లో 5,6 నెలలుగా సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబాలు గడపటం కష్టంగా తయారైందని సిబ్బంది ఆవేదన వెలిబుచ్చుచున్నారు.

### బోధనలో నాణత్య కొరవ

ప్రభుత్వం నుంచి విద్యా సంస్థలకు ఫీజు రీయింబర్స్ రాకపోవడంతో నాణ్యమైన విద్యాను మాత్రం విద్యార్ధులకు అందించలేకపోతున్నారు. దీనికి తోడు ఆయా విద్యా సంస్థల్లో కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోతున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు మాత్రం చెల్లిస్తానని కాంగ్రెస్ నేతలు చెప్పినప్పటికి ప్రభుత్వం మారి 15 నెలలు కావస్తున్న రీయంబర్స్ మెంట్ చెల్లించకపోవడం గమనార్హం. ఖమ్మం జిల్లాలో ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకారవేతన బకాయిలు

**బిసి, ఈబిసి విద్యార్ధులకు రూ.52.55కోట్లు,**

**మైనార్టీ సంక్షేమ శాఖ రూ.21.35కోట్లు**

**ఎస్సీ సంక్షేమ శాఖ రూ.30.00కోట్లు**

**గిరిజన సంక్షేమ శాఖ రూ.6.00 కోట్లు**

మొత్తం రూ.110కోట్లు వరకు బకాయిలు పేరుకుపోయాయి. యాజమాన్యాలు జీతాలు ఇవ్వకపోవడంతో కొందరు బోధన సిబ్బంది ఈ వృత్తినే వదులుకొని వేరే వృత్తిని ఎంచుకుంటున్నారు. యాజమాన్యాలు సైతం సిబ్బందిని నాణ్యమైన విద్య అందించే స్థితిలో సిబ్బంది లేరు. దీంతో విద్యార్ధులు నాణ్యమైన, ఉన్నతమైన విద్య లభించక సతమతమవుతున్నారు.

## ఖమ్మం నగరంలోఆర్మీ జవాన్ రాజేష్ అదృశ్యం,,

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ;



అనారోగ్యం బారిన పడ్డారు, మతిస్థిమితం కోల్పోయారు , ఆర్మీలో పని చేస్తున్న జవాన్ పాటి రాజేష్ (37) అదృశమయ్యారు. ఆర్మీ జవాన్ మొబైల్ నెంబర్, 95 17200679ఈ మేరకు బుధవారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుంచి ప్రకటనవిడుదల చేశారు, దీనికి సంబంధించిన సారాంశం వివరాలు ఇలా ఉన్నాయి, ఖమ్మం నగరంలోని సంబాని నగర్ కు చెందిన పాటి రాజేష్ గత ఏడాది ఆగస్టు 24వ తేదీన కనిపించకుండా పోయారు, అదేరోజు రాత్రి అందరూ నిద్రిస్తున్న తర్వాత 10 గంటలకు సమయం వరకు బాగానే ఉన్నారు, మరుసటి రోజు 25వ తేదీ ఉదయం 5 గంటలకు లేచి చూడగా ఇంట్లో కనిపించలేదు, కొంతకాలం క్రితం నుండి అనారోగ్యంతో పాటు మతిస్థిమితం కూడా సరిగా లేదు, ఆర్మీ నంబర్ 155 02 883, ర్యాంక్ ఎస్ డబ్ల్యూ ఆర్ ప్రకారం జవాన్ గా గుర్తింపు పొంది ఉన్నారు, అతని ఎత్తు సుమారు ఆరడుగులు, బాగా గడ్డం పెరిగి ఎరుపు రంగు కలిగి ఉంటారు, ఆరంజ్ కలర్ టీ షర్ట్ ధరించి ఉన్న రాజేష్ అదృృశ్య ఆచూకీ తెలిసినవారు మొబైల్ నెంబర్ 87125 75 779 తెలియజేయాల్సి ఉంటుంది,

## ప్రభుత్వ భూమి లో అక్రమంగా మట్టి నిలువపై ఫైన్



ఖమ్మం కార్పోరేషన్ ఫిబ్రవరి 19 ప్రభాత వార్త

ఖమ్మం.కార్పొరేషన్ పరిధిలోని 52వ డివిజన్ విళీశి క్యాంప్ లో కొత్తబస్టాండ్ సమీపంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు ట్రాక్టర్లతో అక్రమంగా ప్రభుత్వ భూమిలో మట్టినిల్వ చేస్తుండగా, స్థానిక కార్పొరేషన్ సిబ్బంది వారిని అడ్డుకుని పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో అసిస్టెంట్ కమిషనర్ షఫీహుల్లాఖాన్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సిబ్బంది ద్వారా తెలుసుకుని ట్రాక్టర్ల యజమానులకు జరిమానా విధించాలని సూపర్ వైజర్ ్బ సాంబయ్యను ఆదేశించారు. అక్కడే ఉన్న ట్రాక్టర్ యజమానులకు రు.2000.లు జరిమానా విధించటం జరిగింది. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ సాంబయ్య తోపాటు శ్రీ లు ఎ.వెంకటేశ్వర్లు, రీ మల్లయ్య, జవాన్లు ఆరున, శివారెడ్డి, పృథ్వి, భద్రం, గుమ్మడి. రమేష్ తదితరులు ఉన్నారు..

## పెద్దగట్టు జాతరకు తరలిన పండితాపురం గ్రామస్తులు

కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి గ్రామంలోని పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు కుటుంబ సమేతంగా జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య దంపతులు కుటుంబ సమేతంగా బుధవారం పాల్గొని మొక్కలు చెల్లించారు. జాతర చైర్మన్ పోలేపల్లి నర్సయ్య వారికి ఘనస్వాగతం పలికి జాతర వైభవాన్ని దగ్గరుండి చూపించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 2వ అతిపెద్ద జాతరైన లింగమంతుల స్వామి జాతర అభివృద్ధి కొరకు ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5కోట్లు కేటాయించిందని, కానీ ఈ సంవత్సరం అంచనాలకు మించి జాతరకు భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం వలన సౌకర్యాలు పూర్తి స్థాయిలో సరిపోలేదని, మాట ఇస్తే ప్రాణం పోయినా మాట తప్పని యాదవ జాతి కొలుచుకునే లింగమంతుల స్వామి ఆలయాన్ని ఇంకా ప్రభుత్వం శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా 5రోజులు జరిగే ఈ పెద్ద జాతర కార్యక్రమానికి భారీ ఎత్తున యాదవులు పాల్గొనే అవకాశం ఉందని, దీని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా గుర్తించి 2రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని, వచ్చే ఏడాది జరిగే జాతరకు భారీ ఎత్తున సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న, చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, పొదిల భూపతి, మేకల నాగేశ్వరరావు, మలుపుల గణేష్, మెరిగల తిరుపతిరావు, మల్లేశం, సత్తి వెంకన్న, పల్లెబోయిన శ్రీను, పొదిలి సతీష్, తెలబోయిన రమణ, పారి నాగేశ్వరరావు, దాసంరి వెంకన్న, చెన్ను వెంకటరమణ, బొల్లి సైదులు, పల్లెబోయిన పుల్లారావు, కుటుంబాలతో యాదవులు భారీగా పాల్గొన్నారు.

## జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్‌ను పరిశీలించిన అధికారులు.

కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బుగ్గవాగుపై ఉన్న జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్‌ను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించారు. బుగ్గవాగుపై చెక్ డ్యామ్ నిర్మించి అక్కడి నుండి సమీప పింజరమడుగు పెద్దచెరువు వాటర్ స్టోరేజ్ చేయడం కొరకు ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించి నూతనంగా పైపులైన్, కొత్త మోటార్స్, పంపు షెడ్డు కొరకు నూతనంగా నిర్మించుటకు ప్రతిపాదనలు రూపొందించడం కొరకు పరిశీలించారు. అందులో బాగంగానే సంబంధిత ఇంజనీర్ అధికారులు సర్వే చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐడీసి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు కృషి ఫలితంగా ఎత్తిపోతల పథకానికి మోక్షం కలుగుతుందని రైతులు పేర్కొన్నారు. వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఈఐడిసి జగన్, కామేపల్లి డీఈఈ బి.శంకర్, ఏఈ డి.రమేష్, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ ఇంజం నాగభూషణం, ఇంజం సత్యనారాయణ, పగడారపు సత్యనారాయణ, వంకాయలపాటి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని కామేపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు జర్పుల రామారావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ అమిరినేని దయానంద్ మాట్లాడుతూ.... ఆంగ్లేయుల పాలన కంటే ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సాంప్రదాయాలను అనుసరించి హిందూ ధర్మాన్ని కాపాడారని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా శ్రీను నాయక్, భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, భాగం రామారావు, వల్లభనేని శేషయ్య, కొమ్మినేని సత్యనారాయణ, నాగుబండి హన్మంతరావు, రాము, వీరబోయిన మదారు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో పాల్గొనండి...

**కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** 100రోజుల పనిదినాలు పూర్తి చేసుకొని ఉపాధి హామీ కుటుంబాలు ఎవరైతే ఉన్నారో వారందరూ కూడా వచ్చే మార్చి 31లోపు పూర్తి చేసుకోవాలని కామేపల్లి మండల ఈజీఎస్ ఏపీవో అద్దంకి శ్రీరాణి బుధవారం కోరారు. కామేపల్లి మండలం మద్దులపల్లి, లాల్యతండా పంచాయితీలలో ముమ్మరంగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కూలీలను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్ణీత గడువు లోపు పూర్తి చేసుకొని వారికి 2024-25కి సంబంధించి మిగిలిన రోజులు ఏవైతే ఉన్నాయో... అవి క్లోజ్ అయిపోతాయని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పనులలో పాల్గొని ఉపాధి పొందాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 20రోజులు పనిదినాలు పూర్తి చేసిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం ప్రభుత్వ నిబంధనల మేరకు వర్తిస్తుందన్నారు. జాబ్ కార్డు కలిగిన అందరూ ఉపాధి పనులలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫీల్డ్‌అసిస్టెంట్ పడిగ ముత్తిలింగం, కూలీలు, మఠామేస్త్రీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీ బాగుంది చెల్లెమ్మ..!!!: కలెక్టర్

**ఖమ్మం, ప్రభాత వార్త:** ప్రజలలో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ లోని తరుణ్ హాట్ సమీపంలోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వాహకురాలుతో కలెక్టర్ ముచ్చటించారు. మంచి సెంటర్ లో టీ స్టాల్ పెట్టారు ఏలా నడుస్తుంది, ఇంకా ఏమైనా వ్యాపారం విస్తరించాలని ఉందా.. మేము అండగా ఉంటాం.. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు.

## చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలి

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:

చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందలా పకడ్బందీ ప్రణాళిక చేపట్టి, కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం అధికారులతో సాగునీటి సరఫరా పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సాగునీటి సరఫరాకి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలన్నారు. హెడ్ ఎండ్ లో ఉన్న రైతులు, చివరి ఆయకట్టు రైతుకు నీరు చేరేలా సహకారం అందించాలన్నారు. నీటిపారుదల అధికారులకు ఈ విషయమై సహకరించాలని, ఈ దిశగా రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వారి పరిధిలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ చురుకుగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా పరిష్కరించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. రైతులు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి సాగు చేస్తారని, పంటకు నీరు రాకపోతే నష్టపోతారని, సైన్టిఫిక్ గా నీటిని కేటాయించాలన్నారు. సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తుతాయో ముందుగా అనలైజ్ చేసి, అందుకనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత శాఖలు జాయింట్ టీమ్ లు గా ఏర్పడి, సమన్వయంతో వ్యవహరించాలన్నారు. గ్రామాల వారిగా టీముల ఏర్పాటు చేయాలన్నారు. నీటి విడుదల షెడ్యూల్ రూపొందించాలని, ఏ గ్రామం, ఏ ప్రాంతానికి ఎప్పుడు నీటి విడుదల చేసేది ముందస్తుగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ అధికారులు, నీటిపారుదల ఇంజనీర్లతో టచ్ లో ఉండాలన్నారు. ఏ ఒక్క రైతు సాగునీటి విషయమై ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

### - ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం, నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని



మొగళ్లపల్లి, వీరాపురం, చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు



సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

# కిష్టారం బాధితులను ఆదుకోండి

### సింగరేణి పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేస్తాం.. బిజెపి నేత పొంగులేటి

సత్తుపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

సత్తుపల్లి లోసింగరేణి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోల్ హేండిలింగ్ ప్లాంట్, కోల్ స్క్రీనింగ్ ప్లాంట్ వల్ల కిష్టారం, అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీ వాసులకుజలగం నగర్, రేజర్ల, ఎన్టీఆర్ కాలనీ, వెంగళరావు నగర్ కాలనీ, ప్రాంతాలు ప్లాంట్ నుంచి బయటికి వచ్చే ధూళి దుమ్ము కాలుష్యం వలన అక్కడి ప్రజలు శ్వాసకోశ సమస్యలతో మరియు చర్మవ్యాధులతో అనారోగ్య పాలో అవుతున్నారని గత పది రోజుల నుంచి నిరాహార దీక్ష చేస్తున్న బాధితుల శిబిరం వద్దకు బుధవారం బిజెపి నేతలు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ మాట్లాడుతూ కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా సురక్షిత ప్రాంతంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన శిబిరంలో ఉన్న బాధితుల రోదన వింటుంటే కడుపు తరుక్కుపోతుందని చాలామందికి కిడ్నీలు పాడయ్యాయి గుండె సమస్య అధికంగా అయ్యి బైపాస్ సర్జరీ, స్టంట్లు వేయించుకున్నారని లంగ్ ఇన్ఫెక్షన్స్ విపరీతంగా వచ్చాయి సింగరేణి యాజమాన్యానికి ఎన్నిసార్లు చెప్పినా గాని పెడచెవిన పెట్టి వాళ్ల సమస్యలను అస్సలు పట్టించుకోలేదనీ వాస్తవానికి ఈ ప్లాంట్ దాదాపు



400 కోట్ల రూపాయలతో కలకత్తా సమంత కంపెనీకి కాంట్రాక్టు ఇస్తే నాసిరకంగా నిర్మాణం చేపట్టడం వలన 2 సంవత్సరాలకే నెర్రెలు విచ్చి అధిక శాతం లో దుమ్ము ధూళి బయటకు వస్తుందనీ వారు ఆరోపించారు. ఈ శిబిరం నుంచి జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే స్పందించిన సుధాకర్ రెడ్డి గారు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో ఇక్కడి సమస్యను వివరించి వెంటనే అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని రోజు 10,000 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్లాంటుకు 24 గంటలు 20 మంది అనుభవం ఉన్న టెక్నీషియన్స్ తో పర్యవేక్షణ చేయించి వాటర్ పంపింగ్ చేయించాలి అని చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ సొమ్ము వృధా చేసిన ప్లాంట్ కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని ఈ ప్రాంతంలో 24 గంటలు పనిచేసే వైద్యశాలను సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయాలని హెల్త్ క్యాంపులు నిర్వహించాలని లక్ష మొక్కలు నాటించాలని కోరారు. స్పందించిన చైర్మన్ బలరాం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లేనిపక్షంలో సింగరేణి యాజమాన్యంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేస్తామని సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమస్యపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు కిషన్ రెడ్డిని మరియు కేంద్ర కార్మిక పర్యావరణ శాఖ మాత్యులు భూపేంద్ర యాదవ్ ని కలిసి ప్రత్యేకంగా సమస్యను వివరించి బాధితులకు న్యాయం చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కరిణి వీరంరాజు జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాద్ మండల సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ విజయ్ వసంతరావు రెహమతుల్లా శేషగిరి శివ తదితరులు పాల్గొన్నారు.

## ధాతృత్వాన్ని మించిన సంపద ఏది లేదు ప్రిన్సిపాల్ నవీనజ్యోతి

వైరా, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:

ధాతృత్వాన్ని మించిన సంపద ఏది లేదని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో కీర్తిశేషులు కొప్పురావూరి పురుషోత్తం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులతో పునరుద్దరించబడిన వాటర్ ట్యాంక్ ప్రారంభించారు. కళాశాలలో జరిగిన సభలో మాట్లాడుతూ కీర్తిశేషులు కొప్పురావూరి పురుషోత్తంరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన వారి భార్య లక్ష్మీ, వారి కుమారుడు రఘువీర్ వారి కుమార్తెలు విద్యార్థులకి ఎంతో ఉపయోగపడే వాటర్ ట్యాంక్ పునరుద్దరణకు ఎంతో ఖర్చు చేసి విద్యార్థులకు అందుబాటులో తేవడం చాలా



మంచి పని అని తెలుపుతూ మించిన ఆనందం ఏది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కీర్తిశేషులు పురుషోత్తం భార్య లక్ష్మీ వారి కుమారుడు రఘువీర్ మాట్లాడుతూ తమ కుటుంబం కష్టపడి పైకి వచ్చిందని, వారి న్నా ఈ కళాశాలలోనే చదువుకో వడం జరిగిందని, కళాశాల విద్యార్థులకు పురు షోత్తం పేరు మీద వాటర్ ట్యాంకు పునరుద్దరణ కార్యక్రమం చేయడం తమకు కూడా ఆనందంగా ఉందని తెలుపుతూ భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా కొప్పురావూరి పురుషోత్తం చిత్రపటానికి వారి కుటుంబ సభ్యులతో పాటు కళాశాల సిబ్బంది పూలతో శ్రద్ధాంజలి ఘటించి పునరుద్దరించిన వాటర్ ట్యాంకును ప్రారంభం చేయడం జరిగింది. కుటుంబ సభ్యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## నేరాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

### ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి

కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఖమ్మం రూరల్ ఏసీపీ బి.తిరుపతిరెడ్డి పోలీసు అధికారులు, సిబ్బందికిపిలుపు నిచ్చారు. కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఖమ్మం రూరల్ సబ్ డివిజన్ స్థాయిలో బుధవారం నిర్వహించిన నేరాల నియంత్రణ సమీక్ష సమావేశంలో పాల్గొని ఏసీపీప్రసంగించారు. పోలీస్ సిబ్బంది నేరాలు జరగకుండా ఏలా అప్రమత్తం కావాలనే అంశంపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో పోలీస్ సిబ్బంది పోలీస్ కేసు నమోదు అయితే ఎదుర్కొనున్న ఇబ్బందులను ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయాలన్నారు పలు అంశాలపై సైతం అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సీఐ బి.తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్, ఖమ్మం రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని ముదిగొండ సిఐ మురళి, కూసుమంచి సీఐ సంజీవ్, ఖమ్మం రూరల్ సిఐ రాజు, కామేపల్లి, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కుర్నవల్లి పాఠశాలలో బాలిక సాధికారతపై అవగాహన



తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బాలిక సాధికారత అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కోమల్ అనే లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వట్టికొండ ఝాన్సీరాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శిక్షణ ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వస్తున్న విష ప్రచారాలపై కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. హెచ్ఎం ఝాన్సీరాణి మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా సామాజిక మాధ్యమాల్లో చాటింగ్ చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఓబి మేనేజర్ శ్రీనివాసరావు, జే.ఇంద్రారాణి తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి పినపాకలో శ్రీ సోమలింగేశ్వరస్వామి దేవాలయ ప్రతిష్ఠ

తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని పినపాకలో శ్రీ సోమలింగేశ్వరస్వామి వారి ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు బాసాటి వెంకట కృష్ణ, పులి నారాయణరావు తెలిపారు. ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ప్రతిష్ఠా కార్యక్రమాల సందర్భంగా విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా కమిటి ఆధ్వర్యంలో చలువ పందిళ్ళుకూడా ఏర్పాటు చేయనున్నారు. 21వ తేదీన శాంతి పాఠం, అఖండ దీపారాధన, 22వ తేదీన సామూహిక కుంకుమార్చన, ప్రదోషకాల పూజ, తీర్థప్రసాదాలు, 23న బ్రహ్మ శ్రీ గోవింద శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల ప్రతిష్ఠా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గుర్రం నాగేశ్వరరావు, విలాసాగరం వెంకటేశ్వర్లు, పొన్నం ముకుందరావు, తోకల శేషయ్య, వజ్రాల తిరుపతిరెడ్డి, పాలెపు పుల్లయ్య పాల్గొన్నారు.

## అభిమానాన్ని చాటుకున్న యువకుడు

వైరా, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:



వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దార్న రాజశేఖర్ అన్న మీద ఉన్న అభిమానంతో మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన కడారి లవ్‌కుమార్ గుండెల మీద ఆయన టాటూ చేయించుకొని ఆయన మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు. దార్న రాజశేఖర్ అన్న అంటే తనకి అభిమానం అని ఆయన రాజకీయంగా ఎదిగి మంచి పదవితో ప్రజలకి మంచి సేవలు అందించాలని కోరుతున్నాను.

## బ్రెయిన్ సంబంధిత వ్యాధి గ్రస్తుడికి ఆర్థికసహాయం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణానికి చెందిన మల్లేశ్వరరావు అనే వ్యక్తి బ్రెయిన్‌కు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ తరుణంలో విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేలు, భద్రాచలం వ్యాపారస్తులు రూ.15 వేలు మొత్తంగా 35 వేల రూపాయలు బుధవారం మల్లేశ్వరరావు అకౌంట్‌కు ఫోన్ పే చేశారు.ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ బాధ్యులు శ్రీనివాస్ రాజు, పీ.వీ.సత్యనారాయణ, షరీఫ్, వ్యాపారస్తుల తరఫున కంభంపాటి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భద్రాచలం సీఐ రహిమున్నీసాభేగం ఆధ్వర్యంలో ఆర్‌టీఏ చెక్‌పోస్టు నందు నిర్వహించిన వాహన తనిఖీలు నిర్వహించగా నలుగురు వ్యక్తులు రెండు ద్విచక్రవాహన వాహనాలలో వస్తూ అనుమానస్పదంగా కనిపించగా ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద నిషేధిత గంజాయి ఉండటాన్ని గమనించి అదుపులోకి తీసుకుని స్థానిక స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా సీఐ రహిమున్నీసాభేగం మాట్లాడుతూ ... గంజాయి 17 కేజీలు లభ్యమైందని, దీని విలువ రూ.4,25,000లు ఉంటుందని అంచనా వేశారు. గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను, వారి వద్ద ఉన్న గంజాయిని, రెండు చరవాణిలు, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలియజేశారు. ఈ తనిఖీలలో ఎస్సై అల్లూరి సీతారామరాజు, హెడ్‌కానిస్టేబుల్ అలీం, జమాల్‌షరీఫ్, కానిస్టేబుల్స్ కే.బాబు, వీ.వీరబాబు, టీ.లలిత, ఆర్.రాకేష్, ఎం.కిరణ్, పాల్గొన్నారు.


## మరణించి బతకాలనే మహాసంకల్పం

### -కుటుంబసభ్యుల ఉదారతతో నేత్రదానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



మరణించి బ్రతకాలనే మహాసంకల్పంతో మరొకరికి అవయవదానం చేయాలనే నిర్ణయం మహా ఆదర్శనీయమని భద్రాచలం వాసులు ఉద్ఘాటించారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన మోర్తాల కళావతి (55) బుధవారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.ఈ నేపథ్యంలో ఆమె భర్త సీతారాం రెడ్డి, కుటుంబ సభ్యులు ఉదారత చూపుతూ అగర్వాల్ ఐ బ్యాంక్‌కు సమాచారం అందించారు. వారి సహకారంతో కళావతి నేత్రాలను దానం చేసి, మరొకరి జీవితంలో వెలుగు నింపారు.ఈ కార్యానికి దయాగుణంతో సహకరించిన కుటుంబ సభ్యులకు స్థానికులు ప్రశంసల వర్షం కురిపించారు.



## అగ్నిప్రమాదానికి గురై పూరిళ్ళు దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అగ్నిప్రమాదం సంబవించి పూరిళ్ళు పూర్తిగా దగ్ధమైన సంఘటన బుధవారం దుమ్ముగూడెం మండలంలోని పెద్దఆర్లగూడెంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. పాయం ముత్యాలక్క రోజువారీగా పొలం పనుల నిమిత్తం పని వెళ్లగా షార్ట్‌సర్క్యూట్ అయ్యి ఇల్లు దగ్ధమైంది. దీంతో విషయం తెలుసుకున్న గిర్ధావర్ -2 నరసింహారావు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. సుమారు రూ.4లక్షల ఆస్తినష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. ఇందుకు సంబంధించిన నివేదిక దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్‌కు అప్పగించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని బాధితురాలు ముత్యాలక్కకు హామీ ఇచ్చారు.



## నిరాశ్రయురాలికి ఆర్థిక సహాయం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామానికి చెందిన పాయం ముత్యాలక్కకు చెందిన పూరిళ్ళు బుధవారం అగ్నిప్రమాదానికి గురై నిరాశ్రయురాలు అయ్యింది. విషయం తెలుసుకున్న పీ.వీ.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన పీ.వీ.కృష్ణారావు తక్షణ సహాయం కింద రూ.5వేల ఆర్థిక సహాయాన్ని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా, మండల ఉపాధ్యక్షులు నటరాజ స్వామి, వాసం రామ్‌కుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో చైన్ స్నాచింగ్ కలకలం

### -మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు అపహరణ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

మహిళ మెడలో ఉన్న గొలుసు గుర్తుతెలియందుండగలు లాక్కు వెళ్లిన సంఘటన బుధవారం భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... భద్రాచలం పట్టణంలోని ఇందిరా మార్కెట్ రోడ్డులో గల కిరాణా దుకాణంలో వాటర్ బాటిల్ కొనడానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు షాప్ యజమానురాలు దొంతు సుశీల మెడలో సుమారు రూ.2.3లక్షల విలువ గల 7తులాల బంగారు గొలుసు లాక్కొని పరారయ్యారు. వెంటనే బాధితులు 100కు డయల్ తెలియజేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నారు.




## బడ్జెట్ పద్దుల్లో మార్పులు చేయాలి -కల్లూరి

చర్ల, ప్రభాతవార్త :

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన జాతీయ వార్షిక పద్దు గందరగోళంగా, కార్పొరేట్ పెత్తందారులకు అనుకూలంగా ఉందని దాన్ని వెంటనే సవరించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం చర్ల మండల కేంద్రంలో జరిగిన వామపక్షాల నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాన్యులు, రైతులు, కార్మికులు, అర్షకులకు వ్యతిరేకంగా బడ్జెట్ను రూపొందించారని మండిపడ్డారు. రాష్ట్రాలకు నిధులు పెంచాలని,పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు, సర్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మార్పులు తీసుకొచ్చి నూతన పద్దులను ప్రవేశపెట్టాలని, లేదంటే వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్య, ఉప్పులూరి నాగరాజు, తోట శ్రీనివాస్, చల్ల లక్ష్మినారాయణ, మడకం శ్రీను, ఎర్రం వెంకటేశ్వరరావు ,కనితి శ్రీను, పోడియం సీతయ్య, నాగేశ్వరరావు, నరసింహారావు, తేజ, సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు, బాలాజీ సమ్మక్క, భద్రకేళి, రమేష్, శ్యామ్, వెంకటేశ్వర్లు, వర్మ, మాస్ లైన్ నాయకులు దాసరి సాయన్న , చుక్కయ్య, సుజాత, సరళ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి గ్రామంలోని యువకులందరూ కలసి ఘనంగా నిర్వహించారు. హనుమాన్ సెంటర్ లో 17వ తేదీన శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ చేశారు. శివాజీ జయంతి రోజున గ్రామంలోని యువకులంరూ కలసి హనుమంతుని విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి మహనీయడు ఈ జాతికి చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ దేశంలోని వేల దేవాలయాలను మొఘల్ చక్రవర్తుల భారి నుండి కాపాడారని తెలియజేశారు. ఏం చేసినా శివాజీ మహారాజ్ ఋణం ఈ జాతి తీర్చుకోలేదని పేర్కొన్నారు. గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి జైశ్రీరామ్ నినాదాలతో శోభాయాత్ర చేశారు.

## పలు పాఠశాలలను సందర్శించిన డీఈవో

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి బుధవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఏపీఎస్ ఉప్పుసాక పాఠశాలలో నాన్ బోర్డర్స్ విద్యార్థులకు ఎండిఎంనూ పరిశీలించారు. ఏహెచ్ఎస్ ఉప్పుసాక పాఠశాలను సందర్శించి పాఠశాలల్లోని విద్యార్థుల యొక్క అపార ఆన్లైన్ చేయడంలో వెనక ఉండటం వలన వాటిపై తగు సూచనలు చేశారు. అనంతరం టిఎస్ఆర్ఎస్ గర్ల్స్ బూర్గంపాడు పాఠశాలను సందర్శించి, పాఠశాలలో ఎస్ఆర్ఎస్ అటెండెన్స్, అపార గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్స్ ఏ సతీష్, నాగరాజుశేఖర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా వామపక్షాల ఆందోళన

-తెలంగాణకు నిధులు రాబట్టడంలో బిజెపి ఎంపీలు, మంత్రులు వైఫల్యం

-భద్రాచలంను జల సమాధి చేసేందుకే పోలవరంకు నిధులు పెంచిన కేంద్రం

-కేంద్రంపై వామపక్ష నాయకుల ఫైర్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, ప్రజాపంథా మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లోని అమరవీరుల స్థూపాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రజా పందా జిల్లా నాయకులు కెచ్చల కల్పన లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మికులు, రైతాంగం ,పేదల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చిందని ఆ కోడ్ లనురద్దు చేసే ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం దారుణమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం కు నిధులు కోత విధించిందని అనేక సంవత్సరాలుగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని పోరాడుతున్నప్పటికీ ఈ బడ్జెట్ లో ఆ ప్రస్తావనే లేదని అన్నారు. దేశమంటే మట్టికాదో ఈ దేశమంటే మనుసులో అని పార్లమెంటులో ప్రస్తావించిన నిర్మల సీతారామన్ కు బిజెపి కి ఈ దేశంలోని సామాన్య ప్రజలు మనుషులు కాదని కార్పోరేట్లో మాత్రమే వారి దృష్టిలో మనుషులని అందుకే కార్పొరేట్ ల కోసం రూ.10 లక్షల కోట్ల రాయితీలు కల్పించారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఒక్క రూపాయి కూడా నిధులు ప్రకటించలేదని తెలంగాణలో గెలిచిన 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా ప్రయోజనం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ. నర్సారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జి.ఎస్. శంకర్రావు, బిబిజి తిలక్, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, సిపిఐ నాయకులు మా రెడ్డి శివాజీ, సాధన పల్లి సతీష్ కుమార్, ప్రజా పందా మాస్ లైన్ నాయకులు శివకుమార్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు,యు.జ్యోతి,ఎన్ నాగరాజు,డి.రాఘు వయ్య,కే.శ్రీనివాస్, భూపేంద్ర అజయ్‌కుమార్, ఎన్.వి.ఎస్.నారాయణ, ఏ.రత్నం, జి.రాధా,తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ఎల్ఎన్ బాలమేళకు అపూర్వ స్పందన

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక కాంప్లెక్స్ పరిధిలో జరిగిన సారపాక కాంప్లెక్స్ లెవెల్ బాలమేళ కు అపూర్వమైన స్పందన లభించింది. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పది పాఠశాలల నుండి దాదాపు 150 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చేపట్టిన ఈ కార్యక్రమం పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, పిల్లల్లో పట్టణాంశాల పట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం చాలా బాగా ఉపకరించిందని మండల విద్యాశాఖ అధికారి యదుసింహరాజు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ పాఠ్యాంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దూద బహుమతులను ప్రదానం చేశారు. ఈ బాలమేళా జరగడానికి సహకరించిన 28 పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ జగన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఏజెన్సీలో రోటరీ సేవలు అభినందనీయం -ఎమ్మెల్యే డా.తెల్లం

-రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 30 మందికి కుట్టు మిషన్ల పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ ద్వారా ఎంతో మంది చేయూతని పొందుతున్నారని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో భద్రాచలం పట్టణంలోని 30 మంది మహిళలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రముఖ ఆయుర్వేదిక వైద్య నిపుణులు కే.ఎం.ఎల్.రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు. భద్రాచలం, బూర్గంపాడు పరిసర ప్రాంతాలలో ఆరో ప్లాంట్లను నిర్మించడం వంటి ఎన్నో అద్భుతమైన సేవా



కార్యక్రమాలను రోటరీ క్లబ్ నిర్వహిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భద్రాచలంలో విపత్తుల సంభవించినప్పుడు ప్రభుత్వాలతో పనిలేకుండా స్వచ్ఛంద సంస్థలే ముందుకు వచ్చి అనేక రూపాలలో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు నిత్యవసర వస్తువులను అందించటం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో రోటరీ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని కూడా ఉండేలాగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఇచ్చారు. అనంతరం రోటరీ క్లబ్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి రోటరీ క్లబ్ చేయూతని అందిస్తుందని అందులో భాగంగా మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తుందని తెలిపారు. మహిళలు రోటరీ క్లబ్ బంధించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయంగా తమ కాలపై తాము నిలబడి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గత 20 సంవత్సరాలుగా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో రకాల సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ గోదారి వరదల సందర్భంగా ఏజెన్సీ వ్యాప్తంగా వరద బాధితులకు నిత్యవసర వస్తువులను అందించిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమం నిర్వహించేందుకు రోటరీ క్లబ్ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అనంతరం రోటరీ క్లబ్ రివర్ సైడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ భద్రాచలం సెక్రటరీ ధనకొండ రాఘవయ్య, ధనకొండ ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో 64కేజీల గంజాయి పట్టివేత

- ఒకరి అరెస్ట్, టాటాసఫారీ స్వాధీనం

-అసిస్టెంట్ ఎక్సైజ్ సూరింటెండెంట్ కరమ్‌చంద్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 :

మణుగూరు మండలం హనుమాన్ టెంపుల్ వద్ద టాటాసఫారీ కారులో అక్రమంగా తరలిస్తున్న 64కేజీల గంజాయిని పట్టుకొని కారును స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు బుధవారం అసిస్టెంట్ ఎక్సైజ్ సూరింటెండెంట్ కరమ్‌చంద్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో వివరాలు తెలిపారు. ఆంధ్రా, ఒరిస్సా బోర్డర్ నుంచి బెంగుళూరుకు గంజాయికి అక్రమ రవాణా జరుగుతున్న అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, మణుగూరు ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో మణుగూరు హనుమాన్ టెంపుల్ సమీపంలోని రథంగుట్ట అర్బన్ పార్కువద్ద తనిఖీలు చేపట్టారు. ఈ వాహన తనిఖీల్లో అనుమానంగా అటువైపు వచ్చిన టాటాసఫారీ కారును తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించి గంజాయిని తూకం వేయగా 64కేజీలు ఉందని, గంజాయితో పాటు టాటాసఫారీ వాహనం, ఒక మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. స్వాధీనం పరుచుకున్న గంజాయి విలువ రూ.19లక్షలు ఉంటుందని, అరెస్టు చేసిన వ్యక్తి కేరళకు చెందిన మహ్మద్ జమీల్‌గా తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ రాజిరెడ్డి, ఎస్సైలు గౌతమ్, కిషోర్‌బాబు, సిబ్బంది హబీబ్‌పాషా, వెంకటనారాయణ, సుమంత్, ప్రసన్న, శ్రీను, ఆంజనేయులు, రమేష్ పాల్గొన్నారు. ఈ గంజాయి పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలహాసన్‌రెడ్డి, ఖమ్మం డివిజన్ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, కొత్తగూడెం ఎక్సైజ్ సూరింటెండెంట్ జానయ్యలు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.



# ప్రజా సమస్యలపై అధికారులకు సూచనలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అధికారులకు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలను చేశారు. త్రాగునీరు, ఇరిగేషన్ రబీ క్రాప్స్, కరెంటు సమస్యలు, కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా వంటి అంశాలపై చర్చించారు. ఈ నెల 21న చర్లలోని కుదునూరు నుంచి తాలిపేరు ప్రాజెక్టు నీటిని దుమ్ముగూడెం మండలం నడికుడి వరకు విడుదల చేస్తారని, ఒక వారం రోజులు అనంతరం మరలా విడుదల చేస్తారని, ఈ నీళ్ళు పంట పొలాలకు మాత్రమేనని, ఎండాకలం త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని, ఈ మధ్య కొన్ని గ్రామాల్లోని ఇండ్లలో కరెంట్ షాట్ సర్క్యూట్ అయ్యి ఇండ్లు కాలిపోతున్నాయని, కావున ప్రజలు కొత్త మీటర్ పెట్టుకునేటప్పుడు నాణ్యమైన వైర్లను అమర్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# డిజిటలైజేషన్‌పై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు బుధవారం నూతన ఉద్యోగుల నియామకప్రక్రియలో డిజిటలైజేషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి సంస్థ కారుణ్యనియామకాల ద్వారా ఉద్యోగుల నియామక ప్రక్రియ డిజిటలైజేషన్‌లో భాగంగా మణుగూరు ఏరియాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(ఎస్‌పీపీ) ఎస్.వెంకటేశ్వర్లు, డీవైపీఎం(ఎస్‌పీపీ) సత్యనారాయణ, శ్రావణ్, డీవైపీఎం పీబీ.అవినాష్, పీవోలు రామేశ్వరరావు, ఓంకార్‌బాపు, నరేష్, సాయిశ్వేత, చంద్రకిరణ్, అరుణ్‌తేజ్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక పాయంను కలిసిన యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 : పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు బుధవారం పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి కలిశారు. ఇటీవల నియోజకవర్గ యూత్‌అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన తరుణ్‌రెడ్డి ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. పార్టీ గెలుపుకోసం యువజన నాయకులు కీలకపాత్ర పోషించాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహర్నశలు కృషిచేయాలని సూచించినట్లు తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను సీజ్‌చేసిన పోలీసులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 :

మణుగూరు మండలంలోని రామానుజవరం, చినరావిగూడెం గ్రామాల్లో అక్రమంగా గోదావరి నుంచి ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను పట్టుకొని వాటిని సీజ్‌చేసి యజమానులపై కేసులు నమోదుచేసినట్లు బుధవారం మణుగూరు సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కేసు నమోదుచేసి వాహనాలు సీజ్‌చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పేదలు, కష్టజీవులు, కార్మికుల పార్టీ సీపీఐ

**- ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం**
**- స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి**
**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల**



*పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:*
పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని,సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. బుధవారం సూరారంలో సీపీఐ శాఖమహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ మండలంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబు సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల నాయకులు మన్యం వెంకటేశ్వర్లు ,బోళ్ల కృష్ణ జక్కుల లింగేశ్వర్ జక్కల సత్యనారాయణ గూగులోత్ బిక్షం రమణ బోయిన వీరయ్య లింగంపల్లి నాగేశ్వరరావు రాకేష్ సాదినేని శివరామకృష్ణ వెంకటనారాయణ సీతారాములు గూగులోత్ సోడే మహేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 15 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా లింగంపల్లి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా సోడే మహేష్, గూగులోత్ నరేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా రవీందర్‌ని గెలిపించండి



*చంద్రుగొండ ప్రభాతవార్త*
మండలంలోని బుధవారం ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం ఎమ్మెల్సీ రితిదిగివీ అభ్యర్థి బిసి, బహుజన నేత పూల రవీందర్ గారికి మద్దతు ఇవ్వండి, అంటూ బీసీటిఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు, ప్రచారం చేసినారు చంద్రుగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిగితి రాష్ట్ర అధ్యక్షు లు జయ బాబు టీ డబ్ల్యూ టి యు రాష్ట్ర అధ్యక్షులు రాములు పాల్గొన్నారు కృష్ణుడు మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలో పూల రవీందర్ ఎమ్మెల్సీ గెలుపును ఆకాంక్షిస్తూ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు ఈ సమావేశంలో బి సి టి ఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు అందరు కూడా ఈ ఎన్నికల్లో బహుజన నేతైన పూల రవీందర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి, ఈ గెలుపు బహుజనుల గెలుపుగా భావించాలి, పుల రవీందర్ లాంటి బలమైన సామాజిక నేపథ్యం ఉన్నటువంటి వ్యక్తి ఎన్నికల్లో గెలవకపోతే రాబోయే ఎన్నికల్లో ఏ వ్యక్తి కూడా బీసీలకు ఏ పార్టీ అయినా టికెట్లు ఇవ్వదు, ఇది బీసీ ఉపాధ్యాయ అధ్యాపకులు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని మన ఓటు మన అభ్యర్థికే అనే నినాదంతో పూల రవీందర్ ని మొదటి ప్రధానితో గెలిపించాలి, ఈపాటికి పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, బీసీ అభ్యర్థి అయిన పూల రవీందర్ కి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు, స్నేహశీలి, గతంలో ఎమ్మెల్సీ గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించిన ఉపాధ్యాయ శ్రేయోభిలాషి, బహుజన బిడ్డ నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో నిలవడం, ఒక సదవ కాశంగా తీసుకొని బీసీ ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సోదర ఉపాధ్యాయులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటును పూల రవీందర్ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీరిచ్చే తీర్పు ఒక చరిత్రను సృష్టిస్తుంది. రాబోయే ఎన్నికల్లో బహుజన రాజ్య స్థాపనకు మీ ఓటు నాంది పలకాలని విజ్ఞప్తి చేశారు ఎస్ టి యు రాష్ట్ర నాయకులు సింగారపు జయరాం టి డబ్ల్యూ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఇస్లావత్ వీరన్న ఏ టి ఏ జిల్లా కార్యదర్శి పడిగే మురళి యాప మదన్మోహన్ భూక్య లక్ష్మణ్ మనోహర్ మొదలవారు పాల్గొన్నారు..

## ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ వ్యతిరేకించాలి



*ఆళ్లపల్లి ఫిబ్రవరి19ప్రభాతవార్త*
ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను పేద మధ్యతరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మనకు వ్యతిరేకమైన బడ్జెట్ అని కార్పోరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా ఉందని వామపక్ష నాయకులు మండల కేంద్రంలో బుధవారం భగత్ సింగ్ సెంటర్లో నిరసన కార్యక్రమాలు చేశారు. అనంతరం మేస్సు గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కొక్కు సారంగపాణి మండల నాయకులు ఈసం సమ్మన్న లు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ నిధులు రాబట్టుకోవడంలో విఫలమయ్యారని ప్రభుత్వ ప్రైవేటీకరణలను ఆపాలని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని సబ్సిడీలు పెంచాలని రాష్ట్రాలకు నిధులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు భీమా రంగంలో 100శాతం ఎఫ్ డీఐలు తీసుకురావాలని బడ్జెట్లో పెట్టడం దారుణమని అన్నారు.ప్రభుత్వ సంస్థల నుంచి రూ.47వేల కోట్ల వాటాలను ఉపసంహరించుకున్నారని రైతులకు, ఆహార రంగాలకు ఇచ్చే సబ్సిడీలో కోత పెట్టారని అన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు చేసిందేమీలేదని అన్నారు. వ్యవసాయం ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. 200 మంది సంపన్నులపై నాలుగు శాతం సంపద పన్ను పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వజ్జపగడయ్య కుంట సహదేవ్ రేసు సురేందర్ గణేష్ కొమ్మ శ్రీను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బట్టు ప్రసాద్ డివిజన్ నాయకులు బత్తిని సత్యం సుభద్ర రాంబాబు మోకాళ్ళ శేఖర్ జోగసారయ్య తదితరులు పాల్గొన్నారు

## పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకం

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని చీకటి కార్తీక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ ను మంత్రి పొంగులేటి అభినందించారు. పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని



కార్తీక్ కు మంత్రి పొంగులేటి సూచించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## కేంద్ర బడ్జెట్ పై వామపక్షాల నిరసన



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*
పాల్వంచ టౌన్ అంబేద్కర్ సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆపక్షాల నాయకులు మాట్లాడుతూ... ఇది మెజారిటీ ప్రజల బడ్జెట్ కాదని పెట్టుబడిదారులకు మేలు చేసే బడ్జెట్ అని ప్రాధాన్యత కలిగిన విద్యా వైద్యం వ్యవసాయం ఉపాధి రంగాలకు ఈ బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు పెంచలేదని కేటాయించినవి కూడా సరిగా ఖర్చు పెట్టడం లేదని ఇలాంటి ప్రజావ్యతిరేక బడ్జెట్ని రద్దుచేసి ప్రజా అనుకూల బడ్జెట్ని ప్రవేశపెట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా రవికుమార్, ఏఐటీసీ జిల్లా నాయకులు బండి నాగేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి పి తులసీరామ్, సిపిఐ నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, ఏఐటిసి పద్మ, చారి, సిఐటియు కే సత్య, సిపిఎం నాయకులు ఎస్కే, నిరంజన్, వి రాములు, సోమలింగం, ఐద్వా నాయకులు కాంతి, బి మాధవి, సులోచన, ఎంఎల్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలి

*ములకలపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీల ఆధ్వర్యంలో రహదారిపై ప్ల కార్డులతో నిరసన తెలిపారు. అనంతరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ఊడిగం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు, వ్యవసాయ ఉత్పత్తులకు మొండిచేయి చూపారన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూపా భాస్కర్, అన్నవరపు సత్యనారాయణ, ముదిగొండ రాంబాబు, ఎస్‌కె యూసుఫ్, నరాటి రమేష్, నిమ్మల మధు, నకిరికంటి నాగేశ్వరరావు, లక్ష్మినర్సయ్య, జగ్గు, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగిఉన్న అంతర్గత ప్రతిభ వెలికితీయాలి

*ములకలపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*
విద్యార్థుల్లో దాగిఉన్న అంతర్గత ప్రతిభ వెలికితీయాలని, ఆ విధంగా విద్యాబోధన జరగాలని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. జగన్నాధపురం పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ స్థాయి బాలమేళలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండే రాయడం, చదవడంతో పాటు విద్యార్థుల్లో మౌలిక అంశాల అభివృద్ధే లక్ష్యంగా బాలమేళ జరుగుతుందని అన్నారు. విద్యార్థుల ఆంగ్లంతో గణితంలో పట్టు సాధిస్తూ అదేరీతిలో ఇతర సబ్జెక్టులపైన దృష్టి సారించేలా ఉపాధ్యాయులు సూచనలు చేయాలన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు తయారు చేసి తీసుకువచ్చిన బోధన అభ్యసన సామగ్రిని పరిశీలించారు. కాంప్లెక్స్ పరిధిలో మొత్తం 19పాఠశాలల విద్యార్థులు ఈ బాలమేళలో పాల్గొనగా ప్రతిభ కనబర్చిన జగన్నాధపురం పాఠశాలకు ప్రథమ బహుమతి, రామచంద్రాపురం పాఠశాలకు ద్వితియ, నర్సాపురం పాఠశాలకు తృతీయ బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలమేళ టీం శంకర్, దాసు, వసంత, కుమార్‌లు పరిశీలించగా కార్యక్రమంలో హైస్కూల్ కాంప్లెక్స్ ఇంచార్జి భాస్కర్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ శాఖ నిర్లక్ష్యానికి ఆత్మహత్య శరణ్యం అంటున్న రైతులు

**మా పట్టా పొలంలో దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణం.**
**అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.**





*ముదిగొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 19.*

మాకు న్యాయం జరగకుంటే మేము ఆత్మహత్య చేసుకుంటామని ఇద్దరు రైతులు బుధవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్, మరియు మండల తాసిల్దార్, మండల పరిషత్ అధికారికి, లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేశారు. వివరాల్లోకి వెళ్ళితే ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన కర్నె బాబు,కర్నె వీరబాబు ఇద్దరు అన్నదమ్ము లకు సర్వేనెంబర్ 178లో కమలాపురం రెవిన్యూ పరిధిలో 5.0050. విస్తీర్ణం గల భూమి ఉన్నది. వీరి భూమి మీద నుంచి పంచాయతీ రాజ్ శాఖ బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఎటువంటి సమాచారం లేకుండా చేపడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తమ పట్టా భూమిలో మాకు సమాచారం లేకుండా మీరు ఎలా పను లు చేపడుతారని రైతు గుత్తేదారునీ గుమస్తాలను అడగగా ఆ గుమస్తాలు బెదిరింపులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ భూమి సుమారు 15 కుంటలు రోడ్డు కింద పోతుందని తమకు సమాచారం ఇవ్వకుండా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని పంచాయతీరాజ్ శాఖ ఏఈ, డిఈ, అధికారులకు ఫిర్యాదు చేయగా ఏ ఒక్క అధికారి స్పందించకపోగా గుమస్తాలకు సపోర్ట్ చేస్తున్నారని బాధిత రైతులు చెబుతున్నారు. రైతుల పట్టా పొలంలో తమకు అన్యాయం జరిగేలా రోడ్డు నిర్మాణ పనులు చేపడితే ఆత్మహత్య కైనా వెనకాడ బోమని లిఖితపూర్వక మండల అధికారులకు ఫిర్యాదు అందజేశారు. రెవెన్యూ యాక్ట్ ప్రకారం పట్టా భూములోకి రెవెన్యూ అధికారులు అడుగు పెట్టాలన్న పట్టా యజమానికి నోటీసు ఇచ్చిన తర్వాతనే అడుగు పెట్టాలని రెవిన్యూ యాక్ట్ చెబుతుంటే గుత్తేదారుని గుమస్తాలు మాత్రం వీటికి భిన్నంగా చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని బాధ్యత రైతులు కోరుతున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలి

*బోనకల్, ప్రభాతవార్త :*



అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించాలని ఆ సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పుట్లూరు వెంకటరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు మోత్కూరి మధు కోరారు. బోనకల్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల నుంచి పిఆర్టియు అభ్యర్థికి మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అధ్యాపకులను కలిసినప్పుడు వారు ఖచ్చితంగా పిఆర్టియుకే మద్దతిస్తామని తెలిపారని పేర్కొన్నారు. శ్రీపాల్ రెడ్డి ని గెలిపిస్తే మెరుగైన పిఆర్సి తో పాటు సిపిఎస్ రద్దు, ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను విడుదల అయ్యేలా చూస్తారని హామీ ఇచ్చారు. గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో మెరుగైన పిఆర్సి ని సాధించడంలో తమ సంఘ పాత్ర కీలకమైందని గుర్తు చేశారు . ఇంకా తొమ్మిది సంవత్సరాల సర్వీసు ఉన్నప్పటికీ, ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ బరిలో ఉన్న తమ సంఘ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## వడ దెబ్బ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

**- డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్**



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*

వడ దెబ్బ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ నాయక్ వైద్యాధికారులను సూచించారు . బుధవారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం అర్బన్ హెల్త్ సెంటర్ (యుపి.హెచ్.సి)ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా భాస్కర్ నాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బందికి సమయపాలన పాటించాలని, హెల్త్ సెంటర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,నేషనల్ హెల్త్ పాలసీలను 100శాతం పూర్తి చేయాలని, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు వడ దెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు వెళ్లవద్దని, మొఖానికి, తలపై కప్పు కోవాలని, వదులుగా ఉన్న దుస్తులు ధరించాలని సూచించారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ డా.రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అభిమానులు ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

## కామేపల్లిలో 8.59 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు





*కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో భూగర్భ జలాలు స్వల్పంగా పడిపోయినట్లుగా బుధవారం భూగర్భ జల శాఖ నివేదిక విడుదల చేసింది.గత ఏడాది 8.54మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు, ఈ ఏడాది 8.59మీటర్ల లోతుకు వెళ్ళాయని, దీనిని బట్టి దాదాపు 0.05 మీటర్ల భూగర్భ జలం గత ఏడాది కంటే తక్కువగా నమోదైనట్లుగా పేర్కొంది.రాబోయే 2నెలల్లో మరింత భూగర్భ జలమట్టం తగ్గే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.దీంతో మండల ప్రజలు,రైతులు ఆందోళన చెందుతున్నారు.భానుడిఉధృతికి రోజు రోజుకి అదుగు అంటుతున్న భూగర్భ జలాలతో రానున్న రోజుల్లో అల్లాడిపోయే పరిస్థితులు దాపురిస్తాయని వారు పేర్కొంటున్నారు.

## 30 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరికీ వైద్య పరీక్షలు

**- బీపీ, షుగర్, క్యాన్సర్ కట్టడి లక్ష్యంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ**

**- జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధువరన్**

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*



జిల్లాలో 30సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరికీ వైద్య పరీక్షలుమధుమేహం రక్తపోటు, క్యాన్సర్ కట్టడీ లక్ష్యంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా. మధువరన్ అన్నారు.చాపకింద నీరులా వ్యాపిస్తున్న మధుమేహం రక్తపోటు, క్యాన్సర్ లాంటి అసాంక్రమిక వ్యాధులను ( ఇంటెన్సి ఫైడ్) సమర్థవంతంగా కట్టడి చేసేందుకు ఎన్సిడి ప్రోగ్రాం లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి 31మార్చ్ వరకు నలభై రోజులపాటు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి 30సంత్సరాలు పై బడిన వారినీ గుర్తించి వారికి మధుమేహం, రక్తపోటు, మూడు క్యాన్సర్ లకు పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధరణకు అయిన రోగులను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కానీ ఆయుష్మాన్ సెంటర్ ల యందు కానీ ,అర్బన్ హెల్త్ పి.హెచ్.సి లలో వైద్యం అందించడం జరుగుతుంది. మన జిల్లా వ్యాప్తంగా 43,002, మధుమేహం, 85,382 మంది రక్త పోటు తో బాధపడుతున్నారని, చాపకింద నీరులా వ్యాపిస్తున్న ఈ వ్యధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## జాస్తిపల్లిలో ఉపాధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



*కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జాస్తిపల్లి పంచాయితీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీజ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కాలినడకన వెళ్ళి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలకు పనికి తగిన వేతనం చెల్లింపుపై అవగాహన కల్పించారు.నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించటం కొరకు అవసరమైన మెటీరియల్, పుస్తకాలను సమకూరుస్తామని అన్నారు.కూలీలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉపాధి పథకం పేదలు, కూలీల పాలిట వరమన్నారు.కూలీల భాగస్వామ్యాన్ని పనుల్లో పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టీఏలు భాస్కర్, బావ్‌సింగ్, ఏపీఎం కె.శ్యామ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు, సీనియర్ మేటు రాయల వీరన్న, పాల్గొన్నారు.

## 500ల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

*కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

గోవిందాల గ్రామంలో బుగ్గవాగుపై ఉన్న ఇందిరా గిరిజన లిఫ్ట్ ఇరిగేషన్‌ను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు బుధవారం పరిశీలించారు.బుగ్గవాగుపై చెక్‌డాం నిర్మించి అక్కడి నుండి గోవిందాల పరిధిలో ఉన్న చెరువులకు పైప్ లైన్ ద్వారా నీరు అందించి సుమారు 500ల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వారు పరిశీలించారు.డీఈఈ ఐడిసి జగన్, కామేపల్లి డీఈఈ బి.శంకర్, ఏఈ డి.రమేష్‌లు పాల్గొని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# విద్యతోనే భవిష్యత్తు బాగుంటుంది

**- తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి..**

**- లక్ష్మీదేవిపల్లి హైస్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్**

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*

విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కృషి, పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. భవిష్యత్తులో ఏమి



చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజుల సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా చదవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదవ తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి మెనూ ప్రకారం



భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) లో హాజరును ఎలా నమోదు చేస్తున్నారు అని అధికారులు అడిగి, ప్రతిరోజు నమోదు కచ్చితంగా చేయాలని, ఆపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు, ఎంపీడీవో చలపతి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాంబయ్య మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలి

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*


అనాధలు, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితానికి భరోసా కల్పించిన లంబాడా గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి అని ఆయన అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి



వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన



వేడుకలకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించేవారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను



లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహశీల్దార్లు పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ, వివేక్, ఎంపీడీవోలు విజయభాస్కర్ రెడ్డి, సుభాషిని, భారతి, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తావూరియ కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, గోవిందు, దసురు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు అందరిపై ఉండాలి: జిల్లా కలెక్టర్

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని హరిత కన్వెన్షన్ హాల్ లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలో సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుక అధికారికంగా కొత్తగూడెం నియోజకవర్గస్థాయిలో ఘనంగా జరిగింది. ఏమ్మెల్యే కూనంనేని సాంబా శివరావు, వైరాఏమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ జితేష్ విపాటిల్ , సేవాలాల్ జయంతి కన్వీనర్ రమేష్ రాథోడ్, భూక్యా శ్రీనివా స్ నాయక్, యస్కెసాబీర్‌పాషా, నాగ సీతారాము లు, అన్నీ మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు అన్ని గిరిజన సంఘాల ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు. మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమాన్ని పూజారి భోజ్యా నాయక్ జరిపించారు. ఈ కార్యక్రమంలో



వక్తలు మాట్లాడుతూ... రాజకీయ హత్యలు లేని సామాజిక వర్గంగా, వ్యవసాయం ప్రధానంగా జీవించే బంజారాల తో నాకు ఏళ్లుగా అనుబంధం ఉందని పేర్కొన్నారు, అన్నీ కుల సంఘాల నాయకులు ఐక్యత తో వెనుక బడిన వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలనీ పేర్కొన్నారు. గోర్ బోలి గురించి, గిరిజన సంప్రదాయం



గురించీ వివరంగా చెప్పారు, మహిళలతో సంప్రదాయ నృత్యం చేసారు. ఈ సందర్భంగా ఇల్లందు క్రాస్ రోడ్డు లో ఠాను నాయక్ జంక్షన్, విగ్రహ ఏర్పాటు చేయాలనీ, జిల్లాకు గాను కలెక్టర్ కార్యాలయం సమీపంలో సేవాలాల్ బంజారా భవనం ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు,

## కోర్టులో ఛత్రపతి శివాజీ జయంతి

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగ కొత్తగూడెం బార్ అసోసియేషన్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మాట్లాడుతూ... స్వరాజ్యానికి ప్రతిరూపం, హిందూ రాష్ట్రానికి ప్రేరణ నేటి తరానికి మార్గదర్శి ఛత్రపతి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. మొఘల్ సామ్రాజ్యం నుండి దేశాన్ని కాపాడిన శివాజీ మహారాజ్ జీవిత కథ ప్రతి భారతీయునికి ప్రేరణ మార్గదర్శమని పేర్కొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సింగరేణి అభివృద్ధికి కొత్త బాయిలు తీసుకురండి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*

సింగరేణిలో నూతనంగా డైరెక్టర్ (పి అండ్ పీ) బాధ్యతలను చేపట్టిన కొప్పుల వెంకటేశ్వరరావును గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. గతంలో ఆయన పీవీకే గని, వికె 7 గని ఏజెంట్‌గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి నేడు సింగరేణిలో అత్యున్నత డైరక్టర్ పదవిని చేపట్టడం పట్ల ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ బ్రాంచ్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణికి కొత్త బొగ్గుబావులు తీసుకురావడానికి కృషి చేసి సింగరేణిని మరింత అభివృద్ధి పరచాలని నాయకులు కోరారు. సంస్థలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిజి. వీరస్వామి, కేజీఎం ఏరియా మరియు కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శులు ఎస్.వి. రమణమూర్తి, జె.గట్టయ్య, కేజీఎం ఏరియా, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్లు కత్తెర్ల రాములు, క్రిస్టఫర్, కే జి ఎం ఏరియా ఆఫీస్ బేరర్స్ ఎస్ నాగేశ్వరావు, సందెబోయిన శ్రీనివాస్, వీకే వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ, కార్పొరేట్ ఏరియా సివిల్ ఫిట్ కార్యదర్శి జే. రమేష్, కార్పొరేట్ ఏరియా ఆఫీస్ బేరర్ నితిన్ కుమార్ హాజరై సన్మానించడం జరిగినది.

## డైరక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)గా భాద్యతలు చేపట్టిన కే.వెంకటేశ్వర్లు

*కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*



అడ్రియాల ప్రాజెక్టు జనరల్ మేనేజర్‌గా పనిచేస్తూ సింగరేణి సంస్థ డైరక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)గా నియామకమైన కే.వెంకటేశ్వర్లు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని డైరక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) ఛాంబర్‌లో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భముగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, సిఎంఓఏఐ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డైరక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన డైరెక్టర్‌ను సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*



టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం ఆధ్వర్యంలో డైరెక్టర్ పి అండ్ పి వెంకటేశ్వరరావు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హెడ్ ఆఫీస్‌లోని తన చాంబర్లో శాలువ కప్పి పూల మొక్క అందించారు. శాలువ కప్పి సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, జాయింట్ సెక్రటరీ వాసి కర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ మెంబర్లు కాగితపు విజయ్ కుమార్ రా సూరి శంకర్ నాగేంద్ర ప్రసాద్, కంచర్ల శ్రీనివాస్,బ్రాంచ్ సెక్రటరీలు అశోక్ ఫిట్ సెక్రటరీలు సూరజ్, , శైలేష్,,తిరుపతి, భూపతి, కృష్ణ,సాయి కిరణ్,టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని సన్మానించడం జరిగింది.

# పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు: జిల్లా కలెక్టర్

**చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి**

*ఖమ్మం, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త :*

పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చివరి త్రైమాసిక పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. మండల స్థాయిలో తప్పనిసరిగా చైల్డ్ ప్రొటెక్షన్ సంబంధించి సమావేశాలు జరగాలని, దీనికి సంబంధించి తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, హై స్కూల్ పిల్లలకు సామాజిక మాధ్యమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడకుండా ఉండటం వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలపై జరిగే మానసిక, శారీరక దాడుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలపై సడెన్ గా గీతలు ఉండటం, ఎవరితో కల్వకపోవడం వంటి లక్షణాలు ఉంటే వారు దాడికి గురవడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పిల్లల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా వాట్సాప్ ద్వారా, గ్రామాల్లో చెత్త సేకరణ సమయంలో తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.





1098 చైల్డ్ లైన్ నెంబర్ కు వచ్చే సమాచారం పూర్తి స్థాయిలో గోప్యంగా ఉంటుందని, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫోన్ లు వెంటనే రిసీవ్ చేసుకోవాలని, ఈ హెల్ప్ లైన్ నెంబర్ అందరికి తెలిసేలా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ సెంటర్, బస్ స్టాప్ వంటి ప్రభుత్వ భవనాలపై చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ తెలిసేలా పేయింటింగ్స్ వేయాలని అన్నారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్య, దాడులు ఎదుర్కొంటున్న 1098 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా ఒక కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, ఆ బాక్స్ ను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. మన చుట్టూ పిల్లలపై జరిగే దాడులు, ఆకృత్యాలు నిరోధించాలి అనే స్పృహ సమాజంలోని ప్రతి ఒక్కరికి రావాలని, మన చుట్టూ పిల్లలు ఎటువంటి దాడులకు గురవుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే 1098 కు సమాచారం అందించాలని అన్నారు. అనాథలు, ఒకే పేరెంట్ ఉన్న పిల్లలు 10వ తరగతి చదివిన తర్వాత ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ కేంద్రాలలో విద్య కొనసాగించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. టీసీ జారీ చేసే సమయంలో ఎక్కడ చదివేందుకు జాయిన్ అవుతున్నారో పరిశీలించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎక్కడైనా మద్యం షాప్ ఉంటే నివేదిక అందించాలని, సంబంధిత షాప్ తరలించకపోతే లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ప్రైవేటు వర్క్ స్పేస్స్ లో మహిళా ఉద్యోగుల వేధింపులు నివారణ కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరొద్దీన్, విద్యా శాఖ సీఎంఓ రాజశేఖర్, డిఎంసిడిహెచ్ ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ బారిన పడకుండా విస్తృత ప్రచారం చేయాలి

**ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు**

**ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి**

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

*ఖమ్మం, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త :*

వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి వైద్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, గత సంవత్సరం దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. లేబర్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డీవో, రెవెన్యూ ఆధ్వర్యంలోఎండ తీవ్రతను ఎదుర్కొనే వల్నరబుల్ ప్రజల వివరాలు సేకరించాలని, అధికంగా ఎండలో పనిచేసే వృత్తుల వారీగా ఆ వివరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలి, ఉపాధి హామీ కూలీలు, పారిశుధ్య కార్మికుల వివరాలు సేకరించాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగిలే హై రిస్క్ ఏరియాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు.



ఉపాధి హామీ పనులు జరిగే చోట అవసరమైన నీడ, కూలీలకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల క్రింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్, ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి బస్ స్టాప్, రైల్వే స్టేషన్ వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు వడ దెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని, వీరి వద్ద, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అధికారుల వద్ద కూడా ఓఆర్ఎస్ ప్యాకేట్లు ఉండాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. నగరంలో ముఖ్యమైన కూడలీలు, ఆటో స్టాండ్ ల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతులు పూర్తిచేసి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆర్టీసీ శాఖతో మాట్లాడి బస్ డ్రైవర్లు, కండక్టర్లకు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతిరోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో తప్పని సరిగా ఫ్యాన్ ఉండేలా చూడాలని, విద్యుత్ సరఫరా లేని అంగన్వాడి భవనాలకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలి, సమీప ఆసుపత్రికి ఎలా తరలించాలి అనేదానిపై ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డిపిఓ ఆశాలత, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరువుద్దీన్, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డా. కె. వెంకట నారాయణ, విద్యా శాఖ సిఎమ్ఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు




# జప్తు చేయబడిన రేషన్ బియ్యం 22 న వేలం

*ఖమ్మం ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:*

ఖమ్మం జిల్లా పౌర సరఫరాల శాఖ వారి అధ్వర్యములో జప్తు చేయబడిన రేషన్ బియ్యం ను వేలం పాట ఈనెల 22న నిర్వహించినట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా లోని ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, ఏన్కూరు, వైరా, మదిర, నేలకొండపల్లి, సత్తుపల్లి , కల్లూరు మండల గిడ్డంగుల లో వున్న 771.969 ఎం టి ఎస్ బియ్యము వివిధ కేసులలో జప్తు చేయబడిన వాటిని ఈనెల22 న ఉదయం 11 గంటలకు సమీకృత అభివృద్ధి కార్యాలయాల బిల్డింగ్ లోని జిల్లా పౌర సరఫరాల అధికారి వారి కార్యాలయం లో వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి వేలం పాట లో జిఎస్టి లైసెన్స్ దారులు డిస్టలరిలు / బ్రేవరేజేస్ కంపెనీ వారు మాత్రమే పాల్గొనవలసినదిగా సూచించారు. ఇట్టి వేలం పాట లో పాల్గొనదలచినవారు కలెక్టర్ ఖమ్మం వారి పేరు పై ముందస్తు దరవత్తుగా రూ.50,000 (అక్షరాల ఏభై వేల రూపాయులు) డి డి రూపేనా సమర్పించాలని తెలిపారు. డిస్టలరిలు, బ్రేవరేజేస్ వారు సంభందిత శాఖ చే జారీ చేయ్యబడిన లైసెన్స్ ను జత పరచ వలిసినదిగా తెలిపారు. ఇట్టి వేలం పాట లో ఏదైనా అనివార్య కారణములు ఏర్పడిన వేలం పాటను రద్దు చేయు అధికారం జిల్లా పౌర సరఫరాల అధికారి, ఖమ్మం వారికి ఉంటుందని తెలిపారు.

# ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ విజయవంతం



*ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వహణలో ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి టి.సునీల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు . ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఆరోగ్యానికి మంచిదని , ప్రతి రోజూ ఏదో ఒక ఆట ఆడుతూ ఉంటే ఉత్సాహంగా ఉంటారని, యువత సోషల్ మీడియా , మొబైల్స్ కి దూరంగా ఉండి మైదానం కి దగ్గరగా ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు . చదువుతో పాటు ఆటలు కూడా యువతకు చాలా ముఖ్యమని వివరించారు . నెహ్రూ యువకేంద్ర మరియు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు . ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నందు గెలుపొందినవారికి విశిష్ట అతిథి స్పోర్ట్స్ అథారిటీ మేనేజర్ ఉదయ్ కుమార్ , ఆత్మీయ అతిథి నెహ్రూ యువ కేంద్ర అకౌంట్ ఆఫీసర్ కమరతపు భాను చందర్ , కోచ్ అక్బర్ బహుమతులు అందించారు . ఈ సందర్భంగా మేనేజర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన మళ్ళీ గెలుపు కోసం ప్రయత్నించడం వల్ల తప్పకుండా గెలుస్తారని , మంచి ప్రణాళిక శిక్షణా ఉంటే గెలుపు కచ్చితంగా మీ వెంట ఉంటుందని అన్నారు . ఈ సందర్భంగా బహుమతులు గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియచేశారు . ఈ కార్యక్రమంలో పి.డి లు మనోహర్ , యూనిస్ , తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ చైర్మన్ కోడిరెక్క ఉమా శంకర్ , ఉపాధ్యక్షులు లింగనబోయినా సతీష్ , కార్యదర్శి సారిక ఉపేందర్ , కోశాధికారి అవులూరి సౌమ్య , సభ్యులు నెమలికొండ వంశీ , కాశిమల్ల శ్రీనివాస్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు . ఖమ్మం రన్నింగ్ మహిళా విభాగం పొల్ల నవ్య ( విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ , ఖమ్మం) , పురుషుల విభాగం బి.నాగరాజు (గాయత్రీ డిగ్రీ కళాశాల , ఖమ్మం) , షటిల్ మహిళా విభాగం ఎస్.నందిని ( జాగృతి యువతి మండలి , ఖమ్మం ) , పురుషుల విభాగం నెమలికొండ సంతోష్ ( గాయత్రి డిగ్రీ కళాశాల, ఖమ్మం)

# జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 19:

మండల కేంద్రం పినపాక శివారులో సంక,వడియాల,బచ్చు వంశస్థులు రెండు శతాబ్దాల నుంచి వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీదేవి సడాలమ్మ జాతర మహోత్సవంలో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను శాలువా కప్పి పూలమాలవేసి ఘన స్వాగతం పలికారు. అమ్మ వారి బోనంతో ప్రదక్షణ చేసి కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుడిశాల రామనాథం,సంక శ్రీను, సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి బుల్లిరెడ్డి, కొండేరు సాంబ, నవ్వతి శ్రీను, మాజీ ఎంపీటీసీ సత్యం,బుచ్చిబాబు, ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం బడ్జెట్ సంపన్నులకు దగ్గరగా, సామాన్యుడికి దూరంగా ఉంది

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 19:

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నులను మరింత బలపరిచి కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉందని, అదేవిధంగా సామాన్యులకు మధ్యతరగతి ప్రజలకు అందనంత దూరంగా ఉండి వారికీ సంతృప్తికరంగా లేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం అయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ జీఎస్టీ చెల్లిస్తున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకంగా ఉందని,ముఖ్యంగా వ్యవసాయం పై ఆధారపడిన రైతాంగానికి, నిరుద్యోగులకు బడ్జెట్‌లో నామమాత్ర కేటాయింపులే కేటాయించడం జరిగిందని అన్నారు. దేశంలో రోజు,రోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడం కోసం బడ్జెట్ రూపొందించలేదని అయన ఆరోపించారు. బడ్జెట్‌లో తెలంగాణ విభజన హామీలకు సంబందించిన ఎటువంటి కేటాయింపులు లేవని, జాతీయ గ్రామీణ ఉపాధి పనులను సంవత్సరానికి 200 రోజులకు పెంచుతూ, కూలిని 600 రూపాయలు చెల్లించే విధంగా బడ్జెట్ రూపొందించాలని అయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్,మండల కమిటీ సభ్యులు మడివి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వామపక్షాల నిరసన ఆందోళన

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 ః



మణుగూరు మండల కేంద్రంలో బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ బడ్జెట్‌ను నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. తొలుత కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్-న్యూడెమోక్రసీ పార్టీల నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, సత్రపల్లి సాంబశివరావు, ఆర్.మధుసూదన్‌రెడ్డి, దుర్గ్యాల సుధాకర్, జీవీ, రాములు, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 ః

హిందూ సామ్రాజ్య వ్యవస్థాపకులు, చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహరాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. దేశవ్యతిరేకులకు సింహస్వప్నం లాంటి వారు వీరశివాజీ మహరాజ్ అని అన్నారు. తొలుత ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శివసైదులు, మండల మహిళా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు సౌజన్య, శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 22న సీపీఐ సభను విజయవంతం చేయాలి

## - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 ః

ఈ నెల 22న మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామంలో నిర్వహించే సీపీఐ భారీ సభకు కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి పిలుపునిచ్చారు. ఆయన బుధవారం చిక్కుడుగుంట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాల సందర్భంగా గ్రామంలో అమరవీరుల స్మారక పైలాన్ ఆవిష్కరణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్‌పాష చేతుల మీదుగా జరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించే సభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సోందె కుటుంబరావు, నిర్మల, భిక్షం, జీవీ, తోట రమేష్, రాజబాబు, కామిశెట్టి రామారావు, దశరథం, రాములు, సత్యనారాయణ, రమేష్, సంపత్, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అధికారుల సంయుక్త సమన్వయ సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 ః

మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో టి.శ్రీనివాసరావు అధ్యక్షతన మండల స్థాయి ప్రభుత్వ అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, వ్యవసాయ, మంచినీటి సరఫరా, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఎన్‌పీడీసీఎల్ తదితర అధికారులతో విద్యుత్‌సరఫరా, రైతుభరోసా, సాగునీటి సరఫరా, మంచినీటి సరఫరా, రేషన్‌కార్డుల వెరిఫికేషన్, సోలార్ పవర్ ప్రాజెక్టు, తదితర అంశాలపై సమావేశంలో చర్చించి అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు సృజనాత్మకతను కలిగి ఉండాలి

## -ఎంఈవో గడ్డం మంజుల

కరకగూడెం,ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరకగూడెం కాంప్లెక్స్ లో బాలమేల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి మంజుల పాల్గొని బాల మేళాను ప్రారంభించారు. కాంప్లెక్స్ లోనే ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల సామర్థ్యాలు తెలుగు మ్యాథ్స్ సైన్స్ సబ్జెక్టులలో వారి ప్రతిభను టి ఎల్ ఎం వివిధ రూపాలలో ప్రదర్శన చేయడం జరిగింది. విద్యార్థుల పర్ఫామెన్స్ లో కాంప్లెక్స్ లో పోలకమ్మ తోగు పాఠశాల విద్యార్థులు కు ఉత్తమ ప్రతిభ కనబరచడం తో బహుమతి అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలగా మోతే పాఠశాలను సెలెక్ట్ చేయడం జరిగింది. అలాగే విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయులు పనితీరును మండల విద్యాశాఖ అధికారి పాఠశాలకు గ్రేడ్లను ఇస్తూ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలమేల కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత ఏర్పడుతుందని వారు తయారు చేసిన వివిధ రూపాల ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆమె అన్నారు. విద్యార్థి దశనుండే వారికి కొత్త పద్ధతిలో చదవడం రాయడం పరీక్షించడం నేర్పించాలని ఆమె కోరారు. ఈ బాల్ మేళాలో పాల్గొన్న విద్యార్థులకు మాట్రిక్ బాక్స్ ప్రతి విద్యార్థికి బహుమతి అందించడం జరిగింది. బాల్ మేళాలో భాగంగా ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్ రిసోర్స్ పర్సన్ కీర్తి వర్ధన్ టీం లీడర్ గా వ్యవహరిస్తూ వివిధ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను పరిశీలన చేసి పాఠశాల విద్యార్థుల కు గ్రేడ్ పాయింట్లు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రెటరీ రవీందర్ ఉపాధ్యాయులు కృష్ణవేణి రఘుబాబు శ్రీనివాసరావు, హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, సి.ఆర్.పి జయబాబు పాల్గొన్నారు



# విజయపతాకం ఎగురవేయాలి

## -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 ః

కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు సింగరేణి విజయపతాకాన్ని ఎగురవేయాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో కండిషనల్ కోచింగ్‌క్యాంప్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10 నుంచి 19వరకు కోలిండియా టోర్నమెంట్‌కు సెలెక్ట్ అయిన సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు కండిషనల్ కోచింగ్‌క్యాంప్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 22 నుంచి 23వరకు కోలిండియా టోర్నమెంట్ కొత్తగూడెంలో జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా వివిధ ఏరియాలకు చెందిన 30మంది సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీవైపీఎం పీబీ.అవినాష్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు పుల్లారావు, వి.కృష్ణంరాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, అథ్లెటిక్స్ శిక్షకులు రమేష్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ రవాణా ట్రాక్టర్ పట్టివేత

టేకులపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

టేకులపల్లి మండల కేంద్రంలో బోడు ఎక్స్ రోడ్ నందు బుధవారం తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను ఎస్ఐ పోగుల సురేష్ పట్టుకున్నారు. ముర్రెడు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న బానోత్ శంకర్, మంగ్య తండా కేసు నమోదు చేసి ట్రాక్టర్ నీ స్వాధీనపరచుకున్నారు. ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టుబడినట్లైతే కఠినంగా చట్ట పరంగా శిక్షించబడతాయని వారు తెలిపారు. ఈ పెట్రోలింగ్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బిజెపి టేకులపల్లి నూతన మండల కమిటీ ఎన్నిక

టేకులపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

టేకులపల్లి భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు ఈ కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు బాలాజీ నాయక్ , బిజెపి మండల అధ్యక్షుడు తేజావత్ శంభు నాయక్ ,ప్రధాన కార్యదర్శి బాదావత్ సురేష్, గిరిజన మండల అధ్యక్షుడు బానోత్ లక్పతి నాయక్, యువ మోర్చా మండల అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్ ,ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు కానువాల జమాల్ ,అన్వేష్ తదితరులు కమిటీ లో ఉన్నారు.



# రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్న ప్రతినిధులు

టేకులపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

ఇనిస్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి ట్రాక్టర్ బ్రాండ్ వారి ఆధ్వర్యంలో పత్తి నిర్వాహణ దినోత్సవం సందర్భంగా, టేకులపల్లి మండలం, కోయగూడెం గ్రామంలో పిచికారి చేసేటప్పుడు రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఎం. నరేష్, ఎన్. ఉపేందర్, కె. రాజేష్, ఎం. సురేష్, 70 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

-కేంద్ర ప్రభుత్వ కార్మిక ,ప్రజావ్యతిరేక బడ్జెట్ పై

వామపక్షాల నిరసన

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఆపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్మిక,ప్రజావ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ వామపక్షాల పిలుపుమేరకు బుధవారం ఇల్లెందు కొత్త బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. అనంతరం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఏ.అబ్దుల్ నబీ,సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య,సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ రమేష్,సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు నాయిని రాజు,సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ(చంద్రన్న వర్గం)ఇల్లందు సబ్ డివిజన్ కార్యదర్శి బి.రామ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులుఉన్నప్పటికీ తెలంగాణ రష్ట్రానికి నిధులు రాబట్టుకోవడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు.ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని,సబ్సిడీలు పెంచాలని,రాష్ట్రాలకు నిధులు బదిలీ పెంచాలని డిమాండ్ చేశారు.భీమా రంగంలో 100 ఎఫ్డిఐ ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.గత 11ఏళ్లుగా తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్షతను కొనసాగిస్తూనే ఉందని,విభజన చట్టం లోని హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. యూనివర్సిటీల నిర్మాణం కాలేదు, తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఏటా 450 కోట్లు ఇస్తామని హామీల అమలుకు బడ్జెట్ లో మొండి చేయి చూపించిందని విమర్శించారు. ఇప్పటికైనా ఈ బడ్జెట్ ను ఉపసంహరించుకొని కార్మిక, పేద ప్రజల, రైతాంగ, అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ నాయకులు చంద్రకళ,మంచాల వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు ఆలేటి కిరణ్,తాళ్లూరి కృష్ణసిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు రాజు లోథ్,మండల వెంకన్న, సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ నాయకులు అజ్మీర బిచ్చ,ఎస్.కె. యాకూబ్ షావలి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం)నాయకులు కాంతారావు,ఏ.సాంబ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని: పి.వై.ఎల్

గుండాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) గుండాల మండల స్థాయి సమావేశం బుధవారం సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్( ప్రజాపంథా) కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, రాష్ట్ర నాయకులు యనగంటి గణేష్,ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తానని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయిన నెరవేర్చని దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో ఉందని ఆదేవిధంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమయిందని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది యువకులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని వారు ఈ సందర్భంగా అన్నారు. యువతని నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు ఏవి నిలబడలేవని యువత పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే కేసిఆర్ కు పట్టిన గతే పడుతుందని వారు ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, నిరుపేదలకు రేషన్ కార్డులు, వృద్ధులు, వితంతువు, వికలాంగులకు పెన్షన్లు, నిరుపేదలకు ఇల్లు, మహాలక్ష్మి పథకం తదితర సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో పి వై ఎల్ గుండాల మండల అధ్యక్ష, కార్యదర్శులు పూనెం మంగయ్య, ఊకే శ్రవణ్, పి వై ఎల్ మండల నాయకులు పూనెం కృష్ణ, కుంజా రమేష్, వజ్జ ధర్మరాజు, ధారావత్ మోహన్, కుంజ నరేష్, మోకాళ్ళ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# హమాలి, మిల్ కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

టి యు సి ఐ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల హమాలీ, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభ ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 21న, జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలోనీ ఎల్లన్న భవనం నుండి అంబజార్, జగదాంబ సెంటర్ పాత బస్టాండ్, బుగ్గ వాగు వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ మోటార్ సైకిల్ ర్యాలీలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, హమాలి కార్యదర్శి బొల్ల సీతారాములు పాల్గొని మాట్లాడుతూ హమాలీ కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నా రన్నారు. కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు వర్తింపజేయుట లేదని జీసిసి సివిల్ సప్లై లో అగ్రిమెంట్లు జరిగిన జీవోలు విడుదల చేయడం లేదన్నారు. హమాలీ రైస్ మిల్ కార్మికులకు సమగ్ర చట్టాన్ని తీసుకురావాలి హమాలీ ఆపరేటర్స్ దినసరి కూలీ గుమస్తాలకు సంక్షేమాలు వర్తింపజేయాలి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి హమాలీ మిల్ కార్మికులకు సామాజిక భద్రత కింద కనీస పెన్షన్ 6,వేల రూపాయలు ఇవ్వాలి పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలి కనీస వేతనం 26,000 ఇచ్చేటట్లు జీవోలు సవరించాలి పెండింగ్ జీవోలు విడుదల చేయాలి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలును నిలిపివేయాన్నారు. మహాసభలు విజయవంతంనికై జిల్లాలోని హమాలీ కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు హమాలీ యూనియన్ అధ్యక్షులు గట్టు ఎలేందర్ బొల్లి రవి వంకుడోత్ చందర్ బాలు మోటం సంపత్ భాజ్య శ్రీను వారాశ్యాం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# సమీకృత గురుకుల భవనాల కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని వినతిపత్రం

ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లందులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించబోయే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సమీకృత గురుకులాల కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్ నాయక్ నేతృత్వంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రొంపేడు (గేట్) ప్రాంతం అనువైనదని సూచించడంతో పాటు, స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని కోరారు. గురుకుల భవనాలు స్థిరమైన భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చాంద్ పాషా, మునుగంటి శివ, బాణోత్ బిచ్చ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల తీరుపై ఐటిడీఏ పీవో రాహుల్ ఆగ్రహం

**-ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలకు ఆదేశం**

దమ్మపేట,ఏజెన్సీ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

మండల పరిధిలోని కొడిసెలగూడెం గిరిజన సంక్షేమ శాఖ జీపీఎస్ పాఠశాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల చేత చదివించి, అధికారుల పేర్లు రాయించారు. పిల్లలు సరిగా రాయడం, చదవడం పట్ల వెనకడి ఉన్నారని గ్రహించి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు రాయకపోవడం బాలశిక్ష పుస్తకాలలోని పాఠ్యాంశాలను చదవక పోవడంతో పాఠశాల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థులకు విద్యను బలోపేతం చేయడానికి ఎన్నో సంస్కరణలు చేపట్టిన ఉపాధ్యాయులు సరైన బాధ్యత తీసుకోవడం లేదని కనీసం చిన్నారులు తెలుగులో తమ పేర్లు రాసుకోలేని పరిస్థితి ఉందని ఉపాధ్యాయుల కాలయాపన కొరకే పాఠశాలకు వస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల ఇద్దరిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ఉపాధ్యాయులను ఈ పాఠశాల నుంచి తొలగించి వీరి స్థానంలో వేరే వారిని నియమించాలని దమ్మపేట ఏటిడిఓ చంద్రమోహన్ కు ఆదేశించారు. సంబంధిత ఎస్ ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని జీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని ఉద్దీపకం వర్క్ బుక్ తప్పనిసరిగా విద్యార్థులకు చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా పంపిణీ చేసిన ఉద్దీపకం వర్క్ బుక్స్ నిర్వహణ ఉపాధ్యాయులు పిల్లల చేత సరిగా చేయించలేకపోవడం వలన పిల్లలు సరిగా చదవలేక రాయలేక, అక్షరాలను కూడా ఎవరు రాయలేకపోతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీష్, గణితం కు సంబంధించిన ఉద్దీపకం బుక్స్ పిల్లల చేత వర్క్ బుక్స్ రాయించాలని అన్నారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ ఉదయ భాస్కర్, ఏటీడీవో చంద్రమోహన్, ఎస్సీ ఆర్పి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**-ఎంఎల్ఏ జారె**

దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి19 ప్రభాతవార్త :

విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చుని , విద్యార్థి దశలో వచ్చిన అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. సెయింట్ మేరీస్ హైస్కూల్ వార్షికోత్సవం దమ్మపేట లో మంగళవారం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థి దశలోనే రాణించాలి అన్నారు. తలవంచుకొని చదివితే నిన్ను తలఎత్తుకునేలా చేసేది విద్య ఒక్కటి మాత్రమే అన్నారు. విద్యార్థిలో సృజనాత్మకత వెలికి తీసేది ఉపాధ్యాయుడే అని ,క్రమశిక్షణతో చదివి సొసైటీలో మంచి పౌరులుగా మెలగాలన్నారు. స్కూల్ వాతావరణం చూస్తుంటే నాకు చిన్ననాటి దశ గుర్తుకు వచ్చింది అన్నారు. ఆ రోజుల్లో తను కూడా చదువులో సాంస్కృతిక కార్యక్రమాలలో ముందుండే వాడిని అన్నారు .విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన విద్యని అందిస్తున్న సెయింట్ మేరీస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ,సిబ్బందిని అభినందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించినసాంస్కృతిక కార్యక్రమంలో పల్లె సుద్దులు అనే జానపద నృత్యం చేసిన విద్యార్థులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకం గా అభినందినారు. చిన్నప్పటి రోజుల్లో పాడిన ఇంగ్లీష్ పాట తో ఎంఎల్ఏ పలువురు తల్లి దండ్రుల ఆశీర్వాదాలు పొందారు. చిన్నారులు చేసిన నృత్యాలు పలువురి ని అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాధు కల్లి కాట్, ఫాదర్ క్రీస్తురాజు , సెయింట్ మేరీస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ , కరస్పాండెంట్ సాజు సెబాస్టియన్ విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బడ్జెట్ పద్దుల్లో మార్పులు చేయాలి

కరకగూడెం,ప్రభాత వార్త:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన జాతీయ వార్షిక పద్దులు గందరగోళంగా, కార్పొరేట్ పెత్తందారులకు అనుకూలంగా ఉందని దాన్ని వెంటనే సవరించాలని సిపిఎం, సిపిఐ పార్టీల మండల కార్యదర్శులు కొమరం కాంతారావు, వంగరి సతీష్ లుఅన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో జరిగిన అఖిలపక్షాల నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సామాన్యులు, రైతులు, కార్మికులు, కర్షకులకు వ్యతిరేకంగా బడ్జెట్ను రూపొందించారని మండిపడ్డారు. దేశంలో 200 మంది శత కోటీశ్వరులపై 4 సంపద పన్ను ప్రవేశపెట్టాలని,కార్పోరేట్ పన్ను పెంచాలి అని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దత్తు ధరకు హామీ కల్పించాలని, భీమా రంగంలో 100 ఎఫ్డిఐ ఉపసంహరించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగించటం దేశానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం 50 నిధులు కేటాయింపులు పెంచి పట్టణాలకు కూడా వర్తింప చేయాలని, ఆరోగ్య, విద్యారంగాలకు జిడిపిలో 3 చొప్పున కేటాయించాలనీ, ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలన్నారు. ఎస్సి, ఎస్టి రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని,స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటాను పెంచాలని ,రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు,సర్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మార్పులు తీసుకొచ్చి నూతన పద్దులను ప్రవేశపెట్టాలని, లేదంటే వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చర్ప సత్యం, బిలపాటి శంకరయ్య, కోవాసి వెంకట్, సిపిఐ మండల సమితి సభ్యులు బుడగం సతీష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలోని నర్సరీ కార్మికులకు కనీస వేతనాలకు ఉత్తర్వులు

టేకులపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

కొయగుడెం ఓసిపిలో పనిచేస్తున్న నర్సరీ కార్మికుల సమావేశం ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది సమావేశంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గతంలో సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేసిన 18 రోజుల సమ్మె ఎగ్రిమెంట్ లో భాగంగా మరియు ప్రస్తుతం గుర్తింపు సంఘంఎఐటియుసి కృషి ఫలితంగా సింగరేణి వ్యాప్తంగా నర్సరీ కార్మికులకు మార్చి 1వ తేదీ నుండి కనీస వేతనాలు అమలు,సీఎం పిఎఫ్, బోనస్సు, బ్యాంకు జీతాలు తదితరవాటు అమలు చేయడానికి సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసిందని వారు చెప్పారు ఈసమావేశంలో ట్రేడ్యూనియన్ కమిటీ నాయకులు జివి శ్రీనివాస్ నర్సరీ కార్మికులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 :

మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని రామానుజవరం జడ్పీహైస్కూల్‌లో సైబర్‌నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మణుగూరు ఎస్సై రంజిత్ విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల కట్టడి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై వామపక్షాల నిరసన

టేకులపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ అనుకూలంగా, కార్మిక, కర్షక, పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో వామపక్షాలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి గుగులోత్ రామచందర్ సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు చంద్రన్న వర్గం నాయకులు బానోతు ఊక్లా మాస్ లైన్ మండల నాయకులు జరుపుల సుందర్ మాట్లాడుతూ. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, భీమా రంగంలో 100 ఎఫ్ డి ఐ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం నకు 50 నిధులు కేటాయింపులు పెంచి పట్టణాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వైద్య, విద్యా రంగాలకు జిడిపి 3 శాతం చొప్పున కేటాయించాలని, ఎస్టి, ఎస్సీ రంగాలకు మహిళ, శిశుసంక్షేమ కేటాయింపులు పెంచా లని డిమాండ్ చేశారు కార్పోరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక వర్గానికి .ప్రజలకు వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హర్ష .గుగులోత్ రామచందర్. డి ప్రసాద్. నోముల భానుచందర్. తోటకూరి సతీష్ .భూక్యా నర్సింగ్. ఏనుటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు

**- డీఎస్సీ-2008 మెరిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేగళ్ల శేషు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19 :



రాష్ట్రప్రభుత్వం డీఎస్సీ-2008 మెరిట్ అభ్యర్థులు 1382మందికి నియామక పత్రాలు అందజేసినందుకు ప్రత్యేకంగా రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ఉమ్మడి ఖమ్మం జిల్లా డీఎస్సీ-2008 మెరిట్ అసోసియేషన్ అధ్యక్షులు రేగళ్ల శేషు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన బుధవారం మణుగూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మంలో 45మందికి 35మంది అభ్యర్థులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 91మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నియామకపత్రాల ప్రక్రియ పూర్తైందని తెలిపారు. ఖమ్మం డీఈవో సోమశేఖర్‌శర్మ, కొత్తగూడెం డీఈవో వెంకటేశ్వరచారి, భద్రాచలం ఐటీడీఏ పీవోలకు ధన్యవాదాలు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధి నా ఏజెండా : ఎమ్మెల్యేరాందాస్

## అంతర్ రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరు

*కారేపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో గల అంతర్ రహదారులకు సీసీ ఏర్పాటుతోపాటు నియోజకవర్గ అభివృద్ధి నా ఎజెండాగా అహర్నిశలు కృషి చేస్తానని వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో బుధవారం సంత్ సేవాలాల్ 286 వ జయంతి వేడుకలు నిర్వహణ కమిటీ హీరోలాల్ కే లోతు రాములు ఆధ్వర్యంలో జరిగాయి కారేపల్లి చేరుకున్న ఎమ్మెల్యేకు సాంప్రదాయ దుస్తుల్లో ఉన్న బంజారా మహిళలు నేతలు ముందుగా మండల కేంద్రానికి చేరుకున్న ఎమ్మెల్యే నుదుటిన తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. అనంతరం భోగి బండార కార్యక్రమం నిర్వహించారు అనంతరం జరిగిన సభలోముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూసంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనన్నారు. గిరిజనులకు దశ దిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించినట్లు చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని.. తద్వారా శ్రీసంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు. గిరిజనుల అభివృద్ధి, సంస్కృతి, సాంప్రదాయాలను



గౌరవించాలన్నారు.ప్రతి ఒక్కరూ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సమాజ ఉన్నతికి సహకరించాలని కోరారు. ఆదివాసి బంజారాల ఐక్యత కోసం పోరాటం చేసిన కొమరం భీము సమ్మక్క సారక్క లు నేటి యువతకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారన్నారు. ఆదివాసి గిరిజనుల సహాయ సహకారాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇందిరమ్మ రాజ్యం లో అవుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ లభిస్తాయన్నారు. వైరా నియోజకవర్గంలో పోడు భూములకు పట్టాలిచ్చిన భూముల్లో సుమారు ఐదువేల బోర్లను వేయించడం జరిగింది అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి వెయ్యి రోడ్లకు పైగా నిధులు మంజూరు అయ్యాయని వాటిలో కేవలం కారేపల్లి గ్రామానికి 67 రోడ్లు కేటాయించినట్లు తెలిపారు. లైవ్ రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ బంజారాల అభివృద్ధికి కృషిచేసిన నేతలు చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. లంబాడాల భాష గోర్ బోలె ను ప్రభుత్వాలు గుర్తించి అధికారికంగా ప్రకటించాలని కోరారు .బంజారాలకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని, కోరారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బంజారా



వేషధారణను తెలంగాణ సాంస్కృతిక ఆస్తిగా పరిగణించి ప్రభుత్వమే అందరికీ అందుబాటులో ఉండే విధంగా వస్త్రాలను తయారు చేసి అందివ్వాలన్నారు., సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో తీసుకురావాలని ప్రజా ప్రతినిధులను కోరారు ప్రభుత్వాలు ఇతర పండుగలకు అందించే కానుక లను సేవాలాల్ జయంతి సందర్భంగా బంజారా మహిళలకు సాంప్రదాయ దుస్తులను అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఇమ్మడి తిరుపతిరావు వీర ప్రతాప్ టోనీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు బానోత్ రామ్మూర్తి నాయక్ కృష్ణ నాయక్ మాజీ ఎంపీపీ బానోత్ దేవల నాయక్, హిరాలాల్ కే లోతు రాములు అజ్మీర నరేష్ నాయక్ వాంకుడోత్ గోపాల్ అజ్మీర బిచ్చు నాయక్ లైవ్ నాయకులు బానోత్ బాలు నాయక్ నాయక్,బానోత్ దేవుసింగ్, బుక్య రామకోటి, భూక్యా శంకర్, ఇస్లావత్ రత్నా నాయక్, లకావత్ హేమల నాయక్, అజ్మీరా వీరు నాయక్, బానోత్ సుబ్బారావు, మాలోత్ శ్రీనివాసరావు, రాంబాబు, కిషన్ కేలోత్, రవి నాయక్, అజ్మీరా నాగేష్, కిషోర్, మాలోత్,దేవ్ సింగ్, గాంధీ, బానోత్ లక్ష్మణ్ నాయక్, దంజి లాల్, అజ్మీరా చందర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కట్టడాలను సహించం -కారేపల్లి గ్రామస్తులు

*కారేపల్లి,ఫిబ్రవరి19 ప్రభాతవార్త*

బీసీ హాస్టల్కు కేటాయించిన స్థలంలో అనుమతులు లేకుండా కట్టడాలు కట్టడమే కాకుండా వాటిలో కార్యక్రమాన్ని సైతం బుధవారం ఏర్పాటు చేయడంతో స్థానికులు వాగ్వాదానికి దిగారు.కారేపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో స్థానిక గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు.ఇది ప్రభుత్వ స్థలం అని,ఇందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని అన్నారు.ప్రభుత్వ స్థలాన్ని బీసీ హాస్టల్ కు కేటాయించారని,గతంలో స్మశాన వాటిక ఉండగా విద్యార్థుల ఉన్నత చదువుల దృష్ట్యా కారేపల్లి గ్రామస్తులు ఆ స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చారన్నారు.కానీ నేడు ఆ భూమి ఆక్రమణకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని,అక్రమ కట్టడాలు చేపట్టినా,ఆక్రమణలు జరిగిన కారేపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభమవుతుందని గ్రామస్తులు తెలిపారు.అనంతరం సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు బిజెపి సీనియర్ నాయకులు తురక నారాయణ,గ్రామస్తులు అక్రమ కట్టడాలపైవినతి



పత్రాన్ని అందజేశారు.పిల్లల కొరకు,హాస్టల్లో కొరకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడం తొలగించి గ్రామానికి ఉపయోగపడే విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల భవన నిర్మాణానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు ఇచ్చిన మాట ప్రకారం యధావిధిగా కొనసాగుతుందని, గ్రామస్తులు ఎవరు అధైర్యపడోద్దని అన్నారు.

# ఘనంగా శ్రీనివాసరావు 5వ వర్ధంతి

## నిబద్ధత కలిగిన ఆదర్శ నేత వేదగిరి

*వైరా,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:*

నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు నేత అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలని, సమాజంలో అసమానతలు, దోపిడి, పేదరికం, కష్టాలు, కన్నీళ్ళు ఉన్నతంకాలం వాటికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడటానికి కమ్యూనిస్టులు, ఎర్రజెండా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపిపి వేదగిరి శ్రీనివాసరావు 5వ వర్ధంతి నిర్వహించారు. వేదగిరి శ్రీనివాసరావు చిత్రపటానికి పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆదర్శ నేత వేదగిరి శ్రీనివాసరావు అనేక కూలి పోరాటాలు, భూమి పోరాటాలకు నాయకత్వం వహించారని, రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరిగిన అనేక పోరాటాల్లో ప్రత్యేకంగా పాల్గొన్నారని కొనియాడారు. వైరా డివిజన్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపక కన్వీనర్గా, స్టడీ సర్కిల్ నిర్మాణం నిర్వహణలో అమరజీవి కామ్రేడ్ వేదగిరి మార్కు మరువలేనిదని, నిత్యం అధ్యాయం, ప్రాధాన్యత వివరిసూనత కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యావంతులను వ్యక్తిగతంగా కలిసి స్టడీ సర్కిల్కు హాజరుపరిచే వారని అన్నారు. విలువల లేని రాజకీయాలు నడుస్తున్న నేటి తరుణంలో నిబద్ధతతో వేదగిరి ఆశయాల సాధన కోసం మనందరం ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిపుప చలపతిరావు, వేదగిరి శ్రీనివాసరావు సతీమణి వేదగిరి కళావతి, మచ్చా మణి, గుఇమెట్ల రజిత, బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి రామారావు, షేక్ జమాల్సాహెబ్, గుడిమెట్ల మోహన్రావు, కొంగర సుధాకర్, తోట కృష్ణవేణి, సంక్రాంతి పురుషోత్తం, అమరనేని కృష్ణ, వడ్లమూడి మధు, వేల్పుల మైఖేల్, పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# పురోహితులకు పంచాంగాల వితరణ



*కారేపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త,*

కామేపల్లి,గార్ల, రఘునాధపాలెం మండలాల అర్చక పురోహితులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాలను సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి బహుకరించారు. బుధవారం కారేపల్లి శివాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాసశర్మకు సురేందర్ రెడ్డి ఈ పంచాంగాలను అందజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అర్చక పురోహితులకు పంచాంగాలు బహుకరిస్తున్న సురేందర్ రెడ్డిని ఈ సందర్భంగా పురోహితులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలవలపల్లి వెంకటసురేష్ శర్మ,కార్యదర్శి గణపతిబోట్ల లక్ష్మీనారాయణశర్మ,పురోహితులు గోదావరి భువనేశ్వరి ఈశ్వర శాస్త్రి,కొండపల్లి శ్రీనివాస్ శర్మ, భైరవభట్ల సాయిరామశర్మ పాల్గొన్నారు.

# బాధితురాలికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



*కారేపల్లి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త*

మ్తండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన మృతుని కుటుంబానికి వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చీమలపాడు గ్రామానికి చెందిన గోగినపల్లి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్థానిక నాయకుడు మాలోత్ బావ్ సింగ్ చేతుల మీదుగా మృతుడి భార్య రాంబాయికి 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటి నరసయ్య, భూక్య కృష్ణ, మాలోతి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి కేర్ సెంటర్ 58 వేలువిరాళం

*సత్తుపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ సమయం దగ్గర పడుతున్న దృష్ట్యా ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం కమిటీ బాధ్యులకు అందిస్తున్నారు. దీనిలో భాగంగా సత్తుపల్లి పట్టణానికి చెందిన కేర్ డయాగ్నస్టిక్ సెంటర్ యజమాని ఆది విష్ణు నారాయణమూర్తి భార్య నిర్మల, చిరంజీవులు సాయి గణేష్ సాయి నితిన్ లు బుధవారం ఆలయానికి వచ్చి నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నామని 58వేల116 కమిటీ బాధ్యులకు అందజేయడం జరిగింది. అదే విధంగా పట్టణానికి చెందిన షేక్ సుభాని భార్య సహిర ఆలయంలోని మూలవిరాట్ విగ్రహాలకు దాతలుగా పదివేల 116 రూపాయలు కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. రూపా బేకరీ యజమాని మహాదేవ సురేష్ భార్య చందన చిరంజీవి ఇసాన్ లో దేవాలయానికి వచ్చి పదివేల116 రూపాయలు ఆలయ కమిటీకి విరాళంగా అందజేయడం జరిగింది. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చిన పైదాతలకు వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ప్రతిష్ట కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ వ్యవస్థాపకులు రాగాల చంద్ర రెడ్డి ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు దాతలకు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించడం జరిగింది.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి




## నివారణకు చర్యలు తీసుకోండి

*సత్తుపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవా ర్త*

రానున్న వేషవికాలం దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు మంచినీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుండే ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ నాగేశ్వరరావు, మండల పరిషత్ అధికారి టి కృష్ణలు కార్యదర్శులను కోరారు. సత్తుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశంలో అధికారులు పై విధంగా కార్యదర్శులకుసూచించారు. మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలోని గ్రామాల్లో మంచినీటి సరఫరా విషయంలో ఇప్పటినుంచే ఆయా పంచాయతీ కార్యదర్శులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కార్యదర్శులను నాగేశ్వరావు కృష్ణ లుకోరారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు పై శ్రద్ధ వహించి మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులను కోరారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ శ్రీధర్, మండలంలోని అ యా గ్రామపంచాయతీ కార్యదర్శులు సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించండి

*తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం జాక్టో బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రమైన తల్లాడలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సి అభ్యర్థి పూల రవీందర్‌కు ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరామత్ అలీ, చిరంజీవులు, ఉషశ్రీ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఎంపి జన్మదిన వేడుకలు



*కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు, రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి ఎంపి జన్మదినంను పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మన ఎంపి రామ సహాయం రఘురాంరెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ఇంకా అభివృద్ధి చేయడంలో ముందుంటామని అన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాసా శ్రీకాంత్, నోటి కృష్ణారెడ్డి, మట్టా రామకృష్ణ, బానోత్ లాల్‌సింగ్, ఉబ్బన రాంబాబు, తోట సుబ్బారావు, చందూ నాయక్, బి. ఉపేంద్ర, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



*కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కల్లూరు పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నంబూరి రామలింగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ చరిత్రలో భార్యల కోసం భవనాలు, జ్ఞాపిక చిహ్నాలు కట్టించిన రాజులు ఎందరో ఉన్నారని, కానీ అమ్మ మాట కోసం హైందవ సామ్రాజ్యం స్థాపించింది ఛత్రపతి శివాజీ ఒక్కరే అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు కృష్ణ, బుర్రి వెంకట రామయ్య, పుల్లారావు, కృష్ణ, బొల్లం శంకర్, శ్రావణ్, పసుపులేటి సుబ్బారావు, కృష్ణమాచారి, వంగల శ్రీను, రంగు రవి, మాడిశెట్టి విజయ్, పానుగంటి కృష్ణయ్య, పుల్లా రామయ్య, శంకర్, రాధాకృష్ణ, పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఎంపీ ఆర్ ఆర్ ఆర్ వేడుకలు



*సత్తుపల్లి ఫిబ్రవరి 19 ప్రభాత వా ర్త*

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామరెడ్డి జన్మదిన వేడుకలు సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు లు పార్టీ కార్యాలయంలో ఎంపీ రఘురామిరెడ్డి జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు. మ్మెల్యే దంపతులు ఎంపీ రఘురాం రెడ్డికి చారవాణిద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబుకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణ య్య నాయకులు తోట సుజల రాణి చల్లగుండ్ల నరసింహారావు గోలి శ్రీనివా సరెడ్డి కమల్ భాష మానుకోటప్రసాద్ కార్యకర్తలు ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి



*పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ బుధవారం టేకులపల్లి ఆదర్శపాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులను అడిగి ప్రశ్నలకు జవాబులు రాబట్టారు. పరీక్షల్లోనూ, పోటీ పరీక్షల్లోనూ మానసికంగా, దృఢంగా ప్రిపేర్ కావాలని ఆకాంక్షించారు. మోడల్ టీచర్స్, మోడల్ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా ఉండేలా కార్యక్రమాలను చేయాలని ఉద్బోధించారు. మోడల్ స్కూల్ సిబ్బందిని పరిచయం చేసుకుని మోడల్ స్కూల్‌ని అన్ని రంగాల్లో ముందు ఉంచాలని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



*పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వంగా ముత్యాల బంజర గ్రామపంచాయితీ పరిధిలోని సోమ్లా నాయక్ తండాకు చెందిన బి. దివ్యకు బుధవారం కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, తేజావత్ బాజీ నాయక్, భూక్యా పుల్లయ్య, భూక్య హాము, రాంజా, గోగినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ జయప్రదానికై గోడ పత్రికల ఆవిష్కరణ



*పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

ఖమ్మంలో ఈ నెల 21న జరిగే తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (టియూసిఐ అనుబంధం) రాష్ట్ర నాలుగో మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు కె. పుల్లారావు కోరారు. ఈ సందర్భంగా మహాసభ జయప్రదం కోరుతూ బుధవారం మండల పరిధిలోని లంకాసాగర్ క్రాస్ రోడ్‌లోని రైస్ మిల్లుల వద్ద గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామినేని సీతయ్య, వెంకటేశ్వర్లు, కత్తి రాజు, పూస వెంకటేష్, రేగుమడి శ్రీను, గొల్లమందల వెంకన్నబాబు, ధర్మసోత్ వెంకటి, జంగా బసవయ్య, ధర్మసోత్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో పాలక ప్రభుత్వాలు విఫలం

నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమైనాయని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం నేలకొండపల్లిలోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శుల సమావేశం సిపిఎం నాయకుడు ఎడ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ ఓట్లు దండుకుంటూ ప్రజా సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆయన విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై ప్రజలను చైతన్యం చేస్తూ ఉద్యమాలు రూపొందించాలని ఆయన పిలుపు నిచ్చారు. రాభోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలను ఆయన కోరారు. అలాగే, ఈ నెల 23వ తేదీన ఖమ్మం రూరల్ మండలం నందు జరుగున్ను కేవిపిఎస్ పాలేరు డివిజన్ సమావేశంను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, బెల్లం లక్ష్మీ, దేగల వెంకటేశ్వరరావు, ఇంటూరి అశోక్, గుగులోత్ వీరు, రాసాల నవీన్, దండా సైదారావు, మారుతి సూర్యనారాయణ, సామాల మల్లికార్జున్‌రావు, బలుసు ప్రమీల, కార్తీక్, స్టాలిన్, గురజాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# ఘనంగా బ్రహ్మయ్య పుట్టినరోజు వేడుకలు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త): నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య జన్మదినోత్సవంను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లిలోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్‌డేకేకను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కట్ చేసి అందరికి పంచారు. అలాగే, అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పైనంపల్లి, నాచేపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, శీలం వెంకటలక్ష్మీ, గొలుసు రవి, కొండా కనకప్రసాదు, భూక్య సుధాకర్, భాణోత్ శంకర్,



కమదన ప్రవీణ్, అజయ్, భూక్య వెంకటేశ్వర్లు, దాసరి ఉదయ్‌కుమార్, కుందా శ్రీనివాసరావు, కుక్కల సామేలు, దీప్లా, ప్రసాదు, ఖమ్మం కాంతారావు, మాదాసు ఆదాం, కాసాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



కూసుమంచి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) : ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీ జన్మదినవేడుకలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలు చేసిన డీఎస్ఓ

ఖమ్మం రూరల్ (ప్రభాత వార్త : మండలంలో జిల్లా పౌరసరఫరాలశాఖ (డీఎస్ఓ) అధికారి చందన్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా జలగంనగర్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం వరంగల్ క్రాస్‌రోడ్‌లోని రైస్‌మిల్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణపై తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన బియ్యం, కూరగాయలు, గుడ్లు సరఫరా చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నాసిరకం సరుకులు వాడవద్దని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రైస్‌మిల్లు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి మిల్లులో సీఎంఆర్ఎఫ్ రైస్‌ను త్వరతిగతిన ప్రభుత్వానికి అందజేయాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు జరిగినా మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. సీఎంఆర్ఎఫ్ రైస్‌లో నాణ్యత పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు ధాన్యాన్ని ప్రభుత్వానికి అందజేయకుంటే చర్యలు తప్పవన్నారు. ఇక నుంచి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఈ తనిఖీల్లో డీఎస్ఓ చందన్‌కుమార్‌తో పాటు సివిల్ సప్లయ్ రూరల్ డిప్యూటీ తహశీల్దార్ టి. విజయ్‌బాబు, అర్బన్ సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ మెచ్చు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# వరి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



కూసుమంచి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) : వరిరైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి అన్నారు. బుధవారం ఆమె ఏఈవో సౌమ్యతో కలిసి ఈశ్వరమాధారం గ్రామంలో వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి ఈనే దశలో ఉందని, అక్కడక్కడ అగ్గితెగులు, కాండం తొలిచే పురుగును గమనించడం జరిగిందని తెలిపారు. కాండం తొలిచే పురుగు అంకురం నుంచి చిరుపొట్ట దశలో ఆశిస్తే గింజ ఏర్పడకుండా తెల్లకంకులు ఏర్పడుతాయని రైతులకు సూచించారు. ఈసందర్భంగా రైతులకు ఆమె ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు సూర్యరశ్మి రోజుకు 7గంటల కంటే తక్కువ, నత్రజనికి సంబంధించిన ఎరువులను మోతాదుకు మించి వాడడం ఈ పురుగు ఉధృతికి అనుకూలమైన పరిస్థితులు అని అన్నారు. యాసంగి పైరులో ఈ పురుగు ఆశించడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని, నివారణకు చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గ్రుడ్ల సముదాయం లేదా 10 శాతం చచ్చిన మొవ్వులు లేదా లింగాకర్షక బుట్టలలో వారానికి బుట్టకు 25నుంచి 30 మగ రెక్కల పురుగులను గమనించినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పురుగు ఉధృతిని బట్టి క్వినాల్ ఫాస్ 2మిలీ లేదా ప్రొఫెనోఫాస్ 2మిలీ లేదా ఎసిఫేట్ 75 ఎస్‌పీ 1.5గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్‌పీ తదితర మందులను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అగ్గితెగులు గమనించినట్లయితే ట్రైసైక్లోజోల్ పిచికారీ చేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రధాన మం త్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనలో భాగంగా ఫిజికల్ వెరిఫికేషన్ కార్యక్రమం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు: డాక్టర్ కాపా

వైరా,ఫిబ్రవరి19,(ప్రభాతవార్త): విద్యతోనే బంగారు భవిష్యత్తు అని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైరా మండలం ఖానాపురం గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వర్రావు చొరవతో ధాతలు లయన్స్ సభ్యులు కొణతాల పల్లి వేణు, షేక్ లాల్‌మహ్మద్, మరికొంతమంది ధాతలు ద్వారా పాఠశాలకు రూ.25వేలు విలువైన వాటర్ కూలర్‌ను అందించి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించేది చదువు మాత్రమేనని అది నలుగురు ఉపయోగపడినప్పుడే సార్థకత అవుతుందని ఆయన అన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం తప్పక వరిస్తుందని పిల్లలందరూ శ్రద్ధగా ఇష్టపడి చదివి పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకొని రావాలని ఆయన



ఆకాంక్షించారు. సూరీడు కంటే ఎవరు ముందు నిద్రలేచి చదువుతారో వారి విజయం సాధిస్తారని ఓటమి గురించి ఆలోచించకుండా గెలుపు పరిగెత్తాలని అన్నారు. పిల్లలందరూ గెలుపే లక్ష్యంగా చదవాలని సూచించారు. వైరా మండలంలో అనేక పాఠశాలలకు 25 సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మౌళిక సదుపాయాలు అందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏదైనా సమిష్టి కృషితో ప్రయత్నిసేనత సాధించలేనిది ఏమి లేదని ఆయన అన్నారు. ఖానాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధతో పిల్లలకు విద్యాబోధన



నేర్పిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్‌క్లబ్ సభ్యులు పులి కృష్ణార్జున్‌రావు, వై.బుచ్చిరామారావు, ఉపాధ్యాయులు జరీనా, రాము, మౌనిక, మల్లికార్జునరావు, పర్వీన, షేక్ మైనూర్, స్థానిక గ్రామ పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛందంగా పిల్లలకు విద్యాబోధన నేర్పుతున్న ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు.

# కేంద్రానికి ప్రజా వ్యతిరేక బడ్జెట్

- బడ్జెట్‌పై కేంద్రం పునరాలోచించాలి
- ప్రజలు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు బడ్జెట్‌లో చేర్చాలి
- జిల్లా కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన
- సీపీఐ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పేదలకు మేలుచేసే బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్ శక్తులకు, సంపన్నవర్గాల మేలు చేసే బడ్జెట్ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రవేశపెట్టాలని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో కార్యాలయాల నుంచి ప్రదర్శనగా బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని, విద్య, వైద్యరంగాలని నిర్వీర్యం చేసేవిందంగా బడ్జెట్ ఉందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను, పేద వర్గాలను కేంద్రం విస్మరించిందని ఈ బడ్జెట్‌ను మార్చాలన్నదే వామపక్షాల ప్రధాన డిమాండ్ అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పేదలపై పన్నుల భారం మోపుతున్నారని, కేంద్రంకు వస్తున్న రాబడిలో 97 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది కేవలం మోడీ శాతం మాత్రమేనన్నారు. దేశంలో ఉన్న 200 మంది శత కోటీశ్వరులపై నాలుగు శాతం సంపాదపన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని, భీమా రంగంలో ఎఫ్డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రవేటీకరణకు స్వస్తి చెప్పాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని, ఉపాధి హామీ పథకాన్ని యాభై శాతం నిధులు, రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని, కార్మికులు, పేదలు, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే వామపక్షాల ఉద్యమాలు ఉధృతిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, న్యూ డెమోక్రసీ (చంద్రన్న) జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్ ధర్నానుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, లిక్కి బాలరాజు, కె బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, వీరన్న, కందుకూరి, నందిపాటి రమేష్, అభిమన్యు, నాగకృష్ణ, లక్ష్మీ, జె సీతారామయ్య, ఉమ, అలీముద్దీన్, ఏం రాజశేఖర్, నక్కా లావణ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి





**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:** జిల్లా కోర్టు లో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి బుధవారం బార్ అసోసియేషన్ లైబ్రరీ మీటింగ్ హాల్లో న్యాయవాదులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము, డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు.రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు ఎమ్మెస్సార్ రవిచంద్ర, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగిశాక రేషన్ కార్డుల పంపిణీ..

- నిరంతర విద్యుత్ అందించాలి..
- త్రాగునీటి సరఫరా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి..
- ఎరువుల కొరత లేకుండా చూడాలి..
- టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:** అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అంతరాయం లేకుండా విద్యుత్ నిరంతరంగా సరఫరా అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, రేషన్ కార్డ్ దరఖాస్తుల పరిశీలన మరియు రైతు భరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియలపై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మిలతో కలిసి సంబంధిత జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఎం ఏ ఓ లు, ఎంసీఎస్లు, డిఇలు, మిషన్ భగీరథ మరియు విద్యుత్ శాఖ ఏఈలతో టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. ప్రజల గృహ, వాణిజ్య అవసరాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆటో జనరేటర్లు అందుబాటులోకు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసా దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియలో భాగంగా పార్శియల్ సబ్ డివిజన్ మార్కింగ్ ఆప్షన్ అందుబాటులోకి వచ్చినందున తాసిల్దారులు, మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని వ్యవసాయానికి యోగ్యం కానీ భూముల మార్కింగ్ ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా ఎంత అందుబాటులో ఉంది ఎంత అవసరం పడుతుందో తగిన నివేదికల సమర్పించాలని, రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో ఉండే చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగు అవసరాలకు నీరు అందేలా ఇరిగేషన్, మండల వ్యవసాయ అధికారులు, తాసిల్దార్లు సమన్వయంతో పర్యవేక్షించి చివరి రైతులకు కూడా సాగునీరు అందేలా చూడాలి అన్నారు. జిల్లాలో రైతు భరోసా ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు మండల, జిల్లాస్థాయిలో అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో త్రాగునీటి అవసరాలకు సరిపడా నీరు ఉందని కలెక్టర్ అన్నారు. త్రాగునీటి సరఫరా లో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు మరియు పంచాయతీ సెక్రటరీలు ఏ వార్డులో ఏ పంచాయితీలో త్రాగునీటి సరఫరాకు సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్రాగునీటి ట్యాంకులను ప్రతినెల రెండు సార్లు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఎంపీఓలు తమ పరిధిలోని పాత మోటర్లు బాగు చేసి వాటిని అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి గ్రామంలో 10 శాతం మోటర్లు ఘనంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చేతిపంపులు ఎక్కడైనా రిపేరు ఉన్నాయో గుర్తించి వాటిని రిపేర్లను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ ఎన్నికల అనంతరం చేపడతామని కలెక్టర్ అన్నారు. మీ సేవలో కొత్త రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్ ల స్థాపన కొరకు స్థల గుర్తింపును త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవోలను ఆదేశించారు.

## ఆదర్శవంతంగా నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి

### మేస్త్రీలకు శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు





**ఖమ్మం రూరల్,ప్రభాత వార్త** :లబ్దిదారుల సొంతింటి కలకు ప్రతిరూపంగా నమూనా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్థలంను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్దిదారులకు మంచి అనుభూతిని ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండల ప్రజలు ఇక్కడ వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు పద్ధతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో క్లుప్తంగా అందించే విధంగా కలెక్టరేట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ లబ్దిదారుల సహకారం తో మంచి ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దారు రాంప్రసాద్, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న క్షేత్రాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ మొక్కజొన్న పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డి. భద్రూ నాయక్, సీనియర్ శాస్త్రవేత్త బి. మల్లయ్యలు బుధవారం మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువ ఉందని గమనించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, ఏఈఓలు షేక్ హసీనా బేగం, రైతులు ఎల్లంకి భాస్కర్, ఎల్లంకి నరసింహారావు, రాయల బాబు, సున్నా ప్రసాద్, సున్నా శ్రీను, కూచిపూడి రమేష్, పులి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తాకు నివాళులు



**తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వర రావు తండ్రి గుత్తా అనంతరామయ్య చిత్రపటా నికి పలువురు నాయకులు నివాళులర్పించారు. జెన్నారంలోని ఆయన స్వగృహానికి వెళ్ళి గుత్తా చిత్రపటానికి దుండేటి వీరారెడ్డి, గోవిందు శ్రీను, మారెళ్ళ మల్లిఖార్జున్, తాళ్ళ జోసెఫ్, సున్నా పెద్ద తిరుమలరావు, వెల్లంకి వెంకటయ్య, తవిడిశెట్టి యుగంధర్, గుమ్మా వలరాజు, ఎండి. బహదూర్ తదితరులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుత్తాను పరామర్శించారు.